విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 04 అక్టోబరు 2025 — 8 పేజీలు

నేడు సురవరం సంస్మరణ సభ

జయప్రదం చేయండి

గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఈ నెల 4వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు మంగళగిరి లోని వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న భారత కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ, అమరజీవి, సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సూరవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు రూరల్ మండలం చంద్ర రాజేశ్వరరావు నగర్‌లోని పార్టీ కార్యాల యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంస్మరణ సభలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కామ్రేడ్ కె.నారాయణ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్ల పల్లి శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ప్రసంగిస్తారని తెలి పారు. 'సుధాకర్ రెడ్డి విద్యార్థి దశలోనే ఏఐఎస్ ఎఫ్ కార్యదర్శిగా పోరాటాలు కొనసాగించారు. చదువులో ఉన్నతంగా రాణిస్తూ విద్యార్థి ఉద్య మాలలో చురుకైన పాత్ర పోషించారు. నల్లగొండ ఎంపీగా, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పేదల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారు' అని అన్నారు. సమావేశంలో సీపీఐ నగర కార్య వర్గ సభ్యులు ఎన్.దేవా నాయక్, చల్లా మరియా దాస్, సీనియర్ నాయ కులు నూతలపాటి చిన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్య దర్శి బండారపు యశ్వంత్ శశి ఃపాల్గొన్నారు.

ఢిల్లీరావుతో

దోనేపూడి శంకర్ భేటీ

విశాలాంధ్ర-విజయ వాడ: రాష్ట్ర వ్యవ సాయ శాఖ డైరెక్టర్ ఎస్.ఢిల్లీరావును సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ భేటీ అయ్యారు. శుక్ర వారం విజయవాడ లోని ఆయన కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఢిల్లీరావును శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కొద్దిసేపు చర్చించారు. శాఖపరమైన కీలక అంశాలపై తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ విశేషమైన సేవలందిస్తున్నారని తెలిపారు. బుడమేరు ప్రభావంతో వేలాది ఎకరాల పంట నష్టం వాటిల్లుతోందని బుడమేరు అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు దోనేపూడి శంకర్ తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

అనుమతుల మంజూరు

ఆలస్యం కాకూడదు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పరిశ్రమలు, సేవా రంగాల్లో అనుమతుల మంజూరు ఆలస్యం కారాదని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సెకండరీ, సేవా రంగాల శాఖలతో సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ సెకండరీ, సేవా రంగాలలో జిల్లాలో ఉత్తమ ప్రగతి రావాలన్నారు. సెకండరీ రంగంలో జిల్లా ఉత్తమ స్థానంలో నిలవాలని చెప్పారు. స్థూల విలువ ఆధారిత పెరగాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు వేగవంతం కావాలని స్పష్టం చేశారు. రాజధాని పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఇసుక సరఫ రాలో ఎటువంటి సమస్య ఉండరాదని ఆమె ఆదేశించారు. సేవా రంగంతో ఆర్థిక వృద్ధి సాధించాలని స్పష్టం చేశారు. విజన్ యాక్షన్ ప్లాన్ ప్రకారం నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో సాధించాలన్నారు. జిల్లాలో

మిగతా 2 లో

పొడి చెత్తకు నిత్యావసరాలు అందిస్తాం..

మంత్రి కొల్లు రవీంద్ర

స్వచ్ఛ రథం వాహనాలు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరి శుభ్రత లక్ష్యంగా స్వచ్ఛరథం వాహనాలను ప్రారం భించామని, వ్యర్థాలను సేకరించేందుకు కృష్ణా జిల్లాలోని నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏడు స్వచ్ఛ రథాలను కేటాయించామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వీటి ద్వారా ఇనుము, ప్లాస్టిక్, పేపర్లు వంటి పొడి చెత్తను సేకరిస్తామని, పొడి చెత్తను అందించిన వారికి దానికి సమానమైన నిత్యావసర సరుకులు స్వచ్ఛరథం వద్ద అందిస్తామ న్నారు. నగరంలోని కోనేరు సెంటరులో కలెక్టర్ డీకె.బాలాజీ కలిసి స్వచ్ఛ రథం వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున ముఖ్యమంత్రి మచిలీ పట్నం నగరం సందర్శించినపుడు డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తను తక్షణం తరలిం చేందుకు ఆదేశాలు ఇచ్చారని, ప్రస్తుతం 75 శాతం మేర తరలించామని, మిగిలిన చెత్తను త్వరలో తరలిస్తామని, చెత్తను తరలించేందుకు ఉన్న రెండు కంపాక్టర్లకు అదనంగా మరో కంపాక్టర్‌ను రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసిందని, వీటి ద్వారా జిల్లాలోని చెత్తను ఎప్పటికప్పుడు తరలిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు పది సూత్రా లను ఏర్పాటు చేసిందని, దానిలో స్వచ్ఛ ఆంధ్ర అనేది కీలకమైన సూత్రమని తెలి పారు. ప్రజలందరూ తడి, పొడి చెత్తను వేరువేరుగా అందించి స్వచ్ఛ జిల్లాగా తయారు చేసేందుకు భాగ స్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి డా. జె. అరుణ, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా అధికారి, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోయ నాగమణి, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై తగ్గని రద్దీ

కాలినడకన తరలివస్తున్న భవానీలు

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): దసరా ఉత్సవాలు ముగిసినా కూడా ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ ఏమాత్రం తగ్గలేదు. ఈ ప్రసిద్ధ పుణ్య క్షేత్రంలో భక్తులతో, ముఖ్యంగా భవానీలతో కిటకిటలాడుతోంది. దుర్గమ్మ దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. తెల్లవారుజాము నుండే దుర్గమ్మ దర్శనానికి భక్తులు క్యూకట్టారు. దసరా ఉత్సవాల సందర్భంగా సుమారు 15లక్షల మంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారు. పండుగ రోజుల్లోనే కాకుండా, ఆ తర్వాత కూడా భక్తుల సందడి కొనసాగుతోంది. జై భవానీ. జై జై దుర్గాభవానీ...నామస్మరణతో భవానీ

మిగతా 2 లో

నేడు 'ఆటో డ్రైవర్ల సేవలో'

లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ, కలెక్టర్, నగర సీపీ

8లో

మొదటి పేజీ తరువాయి

అనుమతుల మంజూరు ఆలస్యం కాకూడదు

సేవా రంగం వృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రధాన పనితీరు సూచికలపై క్షేత్ర స్థాయి సిబ్బందికి కూడా పూర్తి స్థాయి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, సంక్షేమ శాఖలు కీలకంగా పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో రక్త హీనత కేసులు ఉండరాదని, వయస్సుకు తగిన పెరుగుదల, బరువు లేని చిన్నారులు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో సిబ్బంది ఆసుపత్రికి చికిత్సకు వచ్చే వారిపట్ల మర్యాదగా వ్యవహరించే విధంగా పర్యవేక్షణ చేయాలని చెప్పారు. వసతి గృహాలలో ఉన్న విద్యార్థులను వైద్య అధికారి తరచూ తనిఖీ చేయాలన్నారు. విద్యార్థుల ఎత్తు, బరువు, హిమోగ్లోబిన్ తదితర ప్రాథమిక సమాచారంతో రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు అనారోగ్యం సంభవిస్తే ఇంటికి పంపించారాదని, ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స ఇప్పించాలని ఆదేశించారు. కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మిషన్ గ్రీన్ క్రింద నగర పాలక సంస్థ పరిధిలో ఐదు లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ముఖ్య ప్రణాళిక అధికారి శేష శ్రీ, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ నజీనా బేగం, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ.జయలక్ష్మి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై తగ్గని రద్దీ

భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి భారీ కాలినడకన అమ్మవారి నామస్మరణతో బెజవాడ ఇంద్రకీలాద్రికి చేరుకుంటున్నారు. భవానీలతో ఇంద్రకీలాద్రి ఎరుపెక్కింది. భవానీ దీక్షను స్వీకరించిన భవానీలు పవిత్ర కృష్ణానది తీరాన ఘాట్లలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. అనంతరం హోల్డింగ్ ఏరియాతో పాటు కెనాల్ రోడ్డులోని వినాయకగుడి వద్ద క్యూలైన్‌కు చేరుకుంటున్నారు. భవానీల రాకతో అన్ని క్యూలైన్లతో పాటు హోల్డింగ్ ఏరియాలో కూడా కిక్కిరిసి ఉన్నాయి. జగన్మాత దర్శనానికి సుమారు 4గంటల పాటు పడుతోంది. కనకదుర్గమ్మ వారి దర్శనానంతరం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను చేసి, శివాలయం మెట్ల మార్గం ద్వారా కిందకు చేరుకుని అక్కడే అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు.

జిల్లాలో 13,193 మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో 13,193 మంది ఆటో డ్రైవర్ సేవలో పథకం కింద లబ్ధి పొందనున్నారు. శనివారం ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. గుంటూరు పట్టణంలో జిల్లా స్థాయి కార్యక్రమం రెవెన్యూ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేస్తున్నారు. లబ్ధిదారుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చేబ్రోలు మండలం 453 మంది, దుగ్గిరాల 344, గుంటూరు అర్బన్ 5,078, గుంటూరు రూరల్ 319, కాకుమాను 131, కొల్లిపర 164, మంగళగిరి 516, మేడికొండూరు 404, పెదకాకాని 711, పెదనందిపాడు 153, ఫిరంగిపురం 250, పొన్నూరు 530, పత్తిపాడు 281, తాడేపల్లి 383, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ 1038, తాడికొండ 440, తెనాలి 1338, తుళ్లూరు 399, వట్టిచెరుకూరు 261.

ఖరీఫ్‌లో 50 వేల టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యం: జేసీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 50 వేల మెట్రిక్ టన్నుల సేకరణకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డీఆర్సీ మీటింగ్ హాల్‌లో జిల్లా ధాన్య సేకరణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3,89,849 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వుందని, ఇందులో డిసెంబర్ 2025 నుండి 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయుటకు ఏర్పాటు జరుగుతుందన్నారు.

177 రైతు సేవా కేంద్రాలు, 45 రైతు సేవా క్లస్టర్ల ద్వారా ధాన్యం సేకరిస్తారన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ. 2,389లు, సాధారణ రకానికి రూ.2,369లకు కొనుగోలు చేస్తారన్నారు. వ్యవసాయ అధికారులు ఇ-పంట, ఇ-కేవైసీ వంద శాతం పూర్తి చేయాలని సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం సేకరణ నిబంధనలను రైతులకు తెలియజేయాలన్నారు. మిల్లర్లు మాట్లాడుతూ టార్పాలిన్లు సబ్సిడీపై అందించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరగా, ఈ విషయమై ప్రభుత్వానికి తెలియజేసి తదుపరి చర్యలు తీసుకుంటామని సంయుక్త కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జనరల్ మేనేజర్ సివిల్ సప్లయ్ పి.జయంతి , పౌర సరఫరాలు, వ్యవసాయ, రవాణా, మార్కెటింగ్ శాఖల అధికారులు, జీడీసీసీఎంఎస్ బ్రాంచ్ మేనేజర్, మిల్లర్లు పాల్గొన్నారు.

మహాత్ముడి ఆశయ సాధనే లక్ష్యం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: సత్యం, అహింసా సిద్ధాంతం తోనే రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దేశానికి స్వాతంత్ర్యం తేవడంతో ద్వారా వాటి శక్తి

ప్రపంచానికి చాటిచెప్పిన ధన్యజీవి మహాత్మా గాంధీజీ అని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కొనియాడారు. వినుకొండ పట్టణంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నరసరావుపేట రోడ్డులోని గాంధీ విగ్రహానికి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీకి ఘన నివాళులర్పించారు జీవీ ఆంజనేయులు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రజకులను ఆదుకోవాలి: బొడ్డుపల్లి

విశాలాంధ్ర-మాచర్ల : అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న రజకులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం మాచర్ల డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య కోరారు. శుక్రవారం ఈశ్వరయ్య విలేఖరులతో మాట్లాడుతూ రజకులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారన్నారు. మాచర్ల నియోజకవర్గంలో అధిక సంఖ్యలో రజక కుటుంబాలు ఉన్నాయని, వారంతా

రోజు వారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండే వారన్నారు. మరి కొంతమంది కులవృత్తిపై ఆధారపడి ఉన్నారన్నారు. కనీసం సొంత ఇల్లు కూడా లేని వారు లేకపోలేదన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి రజకుల అభివృద్ధికై దృష్టి సారించి వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వమే పిల్లనిర్మాణం చేపట్టేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరి అశోక్, భీమవరపు గురులింగం, తిరుమలపూడి నారయ్య తదితరులున్నారు.

నేడు సురవరం సంస్మరణ సభ

విశాలాంధ్ర-తుళ్ళూరు : సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ శనివారం సాయంత్రం 4 గంటలకు

మంగళగిరి డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో ఘనంగా జరగనుంది. ముఖ్య అతిథులుగా కేంద్ర సహాయ మంత్రి, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ హాజరుకానున్నారు. అలాగే సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కోట మాల్యాద్రి తదితర రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొననున్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు సభలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, కంభంపాటి దేవుని దయ, షేక్ నాగుల్ మీరావలి, బెజవాడ యాకోబు తదితరులు పాల్గొన్నారు.

PIDUGURALLA MUNICIPALITY

E - Procurement Notice

Tender Notice No.377/PDRL/2025-26/E1, Dt.01-10-2025

1	PAUDA Funds No. of Works/ Value	02 Nos / Rs.37.98 lakhs
2	Bid Document Download Starting Date & Time	02-10-2025 at 11:00 A.M
3	Bid Document Download End Date & Time	16-10-2025 at 03:00 P.M
4	Bid Submission Closing Date & Time	16-10-2025 at 04:00 P.M
5	Commercial Bid Opening Date & Time	16-10-2025 at 04:01 P.M

E-Tender Website : http//tender.apeprocurement.gov.in/

E-Mail ID for clarifications / Communication pdrl_mplty@yahoo.com

Sd/-I.Srinivasulu, Commissioner,

Piduguralla Municipality : PIDUGURALLA

రీ సర్వేతో భూవివాదాలు కట్టడి

విశాలాంధ్ర-దుర్గి : రీసర్వేతో భూవివాదాలు కట్టడి చేయవచ్చని తహశీల్దార్ కరుణ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని నిదానంపాడు గ్రామంలో శుక్రవారం రీసర్వే గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన రెవెన్యూ సిబ్బందితో కలిసి రీసర్వే ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో త్వరలో విఆర్వో, సర్వేయర్, విఆర్‌ఏ టీమ్‌గా ఏర్పడి సర్వే ప్రక్రియ మొదలవుతుందని అన్నారు. రైతులకు ముందుగానే రీసర్వే సమాచారం ఇస్తారని, రైతులు సర్వేకు వచ్చేటప్పుడు భూమికి సంబంధించిన పత్రాలను వెంట తీసుకుని వెళ్ళి దగ్గర ఉండి సర్వే చేయించుకోవాలని కోరారు. రైతులు రెవెన్యూ సిబ్బందికీ సహకరించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కా రమేష్, విఆర్వో మూర్తి, రైతులు పాల్గొన్నారు.

ఏపీ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం స్థానిక లక్ష్మీపురంలోని అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు సామినేని కోటేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. టెక్స్‌టైల్ పరిశ్రమ కఠినమైన ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన రూ.900కోట్ల సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యుత్ బిల్లుపై యూనిట్‌కు రూ.2 రూపాయల రాయితీ, మొదలగు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని, లేకుంటే చాలా మిల్లులు మూసివేసే పరిస్థితి ఉందన్నారు. ఇది లక్ష



మంది కుటుంబాల ప్రధాన ఆదాయాన్ని ప్రభావితం చేస్తుందని తెలిపారు. పరిశ్రమ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరపడం, కార్మికుల ఆర్థికాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పి.కోటిరావు, గౌరవ సలహాదారు రఘురామిరెడ్డి, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ తెనాలి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 807/2023

బిట్వీన్ :

Subhan Khan ....వాది

ఎదిరి

Afsana and Others ....ప్రతివాదులు

To,
D-4: Peer Basha, S/o. Mohammed Jalaluddin,
D-5: Sharmili, W/o. Afsar
D-6: Afsar
D-7: Shaik Sajeli, W/o. Shaik Imran,
D-8: Shaik Imran, All are R/o. Door No. 13-8-43/8, Gopidevi Vari Street, Pandurangapet, Tenali, Guntur Dist.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను సమన్లు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారు ఆర్డరువేస్తూ మీ హాజరు కొరకు **ది.29-10-2025** తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥**10-30ని॥**లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షమున విచారించి తీర్మానించబడును. **(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)**

వాయిదా తేది.**29-10-2025**

షేక్ కాలేషా, వాది తరుపు అడ్వకేట్
తెనాలి, సెల్: 9949448699

ప్రకటన

నా క్లయింట్ మరియు గుంటూరు జిల్లా, చినకాకాని గ్రామ కాపురస్తులు శ్రీ మక్కెన దుర్గారావు గారి కుమారుడు శ్రీ మక్కెన హరీష్‌కుమార్ గారి యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ తెలిపిన షెడ్యూలాస్థిని మరియు మరికొంత ఆస్థిని నా క్లయింటు తల్లిగారైన మక్కెన రత్నకుమారి గారికి వారి పూర్వుల వలన సంక్రమించియున్నదని మరియు సదరు రత్నకుమారి గారు వారి ఆస్థులను వారి జీవితకాలముతో ఏ విధమైన ఏర్పాటు చేయక ది:10-09-2021వ తేదీన అకాల మరణం చెందియున్నారని మరియూ నా క్లయింటు తండ్రి గారైన మక్కెన దుర్గారావు గారు అంతకు ముందే మరణించినారని పిమ్మట వారల యిరువురి మరణానంతరము హిందూ వారసత్వ చట్టరీత్యా వారి ఆస్థులను నా క్లయింటు మక్కెన హరీష్‌కుమార్ గారికి మరియూ మక్కెన దుర్గారావు గారి కుమార్తె అయినటువంటి శ్రీమతి వేలూరు రమేష్ గారి భార్య వేలూరు ఆషా కుమారి గారికి జాయింటుగా సంక్రమించినట్టి దరిమిలా సదరు ఆస్థులను ది:10-04-2023 వ తేదీన మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడినట్టి పార్టీషను దస్తావేజు నెం.3988/2023 రు ద్వారా విభజించుకోగా సదరు పార్టీషను దస్తావేజులో ఎ-షెడ్యూలు ఆస్థి గా చూపబడినట్టి దిగువ షెడ్యూలాస్థిని నా క్లయింటు శ్రీ మక్కెన హరీష్‌కుమార్ గారికి సంక్రమించియున్నదని మరియూ ఈ దిగువ తెలిపిన షెడ్యూలాస్థికి నా క్లయింటు పూర్తి హక్కుదారులై ఉన్నారని తెలిపియున్నారు. కావునా పైన తెలిపిన నా క్లయింటు అయినటువంటి శ్రీ మక్కెన హరీష్‌కుమార్ గారు దిగువ షెడ్యూలాస్తిపై బ్యాంకుల యందు మరియూ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ యందు తనఖా పెట్టి రుణము పొందగోరుచున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై ఎవరికైనా ఎట్టి క్లెయిములు గాని, అభ్యంతరములు గాని ఉన్న యెడల ఈ దిగువ అడ్రసుకు ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు వ్రాత పూర్వకంగా తెలియజేయవలెను. దరిమిలా వచ్చు అభ్యంతరములు నా క్లయింటు యొక్క లావాదేవీలను బైండు చేయజాలవనిన్నీ మరియూ ఈ ఆస్థిని నిష్కేచిగా భావింతురని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

షెడ్యూల్: గుంటూరు డి, మంగళగిరి సబ్. డి. యిలాకా, మంగళగిరి మండలం, చినకాకాని గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన చినకాకాని గ్రామం తాలూకు డి.నెం.173 రు దాఖలా చినకాకాని గ్రామ 3వ బ్లాకు, డోరు నెం.17-6-146రు, అసెస్మెంటు నెం.1023036444రు గల ప్లాట్ నెం.34 రు బావతు చ.గ. 484.0లు స్థిరాస్థి నందు దక్షిణ భాగం చ.గ. 242.0లు స్థలము, అందలి ఆర్.సి.సి. దాబా, సిమెంటు రేకుల పంచ వగైరాలకు హద్దులు: తూర్పు: మర్రి గోపి గారి డాబా యిట్లు హద్దు-అ.29.0లు, దక్షిణం: అ.7.0 లు వెడల్పు గల నడక దారి హద్దు-అ.78.6 లు, పడమర: పంచాయితీ వారి బజారు హద్దు-అ.30.0 లు, ఉత్తరం: వేలూరు ఆషాకుమారి గారి వాటాకు రాబడిన ఆస్థి హద్దు-అ.78.6 లు. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.242.0 లు స్థలము, అందలి ఆర్.సి.సి. డాబా, సిమెంట్ రేకుల పంచ మరియూ అందు గల యావత్తు జాయింటు యాజ్‌మెంట్ హక్కులతో సహా.

తేది: 03.10.2025
విజయవాడ

సి.యస్.యస్.ఆర్. వేణు గోపాల్
అడ్వకేట్
2వ ఫ్లోరు, 26-20-15, స్వామి వీధి,
విజయవాడ-3. ఫోన్ నెం.9848234515

పెట్టుబడులు తగ్గాలి.. లాభాలు పెరగాలి: కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడులు తగ్గాలని, రైతులకు లాభదాయకత పెరగాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రాథమిక రంగాల శాఖలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక రంగాల శాఖలు నూతన ఆవిష్కరణలు దిశగా అడుగులు వేస్తూ ఆయా రంగాల్లో లాభదాయకత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక రంగాల్లో ప్రతి అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలించాలని సూచించారు. పంటల విధానం (క్రాప్ పాటర్న్) మ్యాపింగ్ ను తయారు చేయాలని ఆదేశించారు. ఉత్తమ విధానాలను డాక్యుమెంట్ చేయాలని అన్నారు. స్థూల విలువ ఆధారిత పెంపుకు అవకాశాలు పెంపుదలకు కృషి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖకు 43 సూచికలు ఉన్నాయన్నారు. రైతు సేవా కేంద్రాల స్థాయిలో లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. వ్యవసాయ ఉత్పాదకత, విస్తరణ రంగాల్లో అధిక దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రతి పంట వారిగా ఉన్న సమస్యలను గుర్తించామని చెప్పారు. ప్రస్తుత ఏడాది శత శాతం లక్ష్యాలు సాధించే దిశగా చర్యలు చేపట్టామని వివరించారు. రైతులు మొక్క జొన్న, మినప పంటలకు మారుతున్నారని చెప్పారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ విజన్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మాంసం, పాలు, గుడ్లు ఉత్పాదకత పెంపుకు దృష్టి సారిస్తున్నామన్నారు. కృత్రిమ గర్భధారణ పద్ధతులను ప్రోత్సహించడం జరుగుతోందని చెప్పారు. పశుదాన పెంపుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి శేషశ్రీ, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.ఎన్.కిరణ్ కుమార్, జిల్లా అటవీ అధికారి, జలవనరులు శాఖ పర్యవేక్షక ఇంజనీర్, భూగర్భ జలవనరుల శాఖ, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు, ఏపి ఎం.ఐ.పి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

7-హిల్స్ ఫార్మసిని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు మాయాబజార్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 18వ 7-హిల్స్ ఫార్మసీ బ్రాంచ్‌ను తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రజా సేవే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఏకైక ఫార్మసీ 7-హిల్స్ అని కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక డిస్కౌంట్ ఇస్తూ..ప్రజలకు అతి తక్కువ ధరలకు నాణ్యమైన మందులను అందిస్తున్నారని పేర్కొన్నారు. 7-హిల్స్ ఫార్మసీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీ) చైర్మన్ డేగల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా ప్రజలకు నాణ్య మైన మందులను అత్యధిక డిస్కౌంట్ ధరలకే అందిస్తూ ప్రజల మన్నులను పొందుతున్న ఏకైక ఫార్మసీ అన్నారు. ప్రజలు, కస్టమర్లు చూపిస్తున్న ఆదరణతోనే గుంటూరులో 18వ బ్రాంచి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ చైర్మన్ షేక్. హసన్ బాషా, జీఎంసీ డిప్యూటీ మేయర్ షేక్. సజీల, కార్పొరేటర్లు ఖాజా మొయిద్దీన్ చిష్టి, షేక్ మీరావలి, నాయకులు యర్రగోపు నాగేశ్వరరావు, మహంకాళి నరసింహారావు, జాగర్లమూడి శ్రీను, అమర్నాథ్, రాగం సదాశివరావు, మేకల బాబూరావు, బొక్కిసం శివరాం తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి మొక్కుబడి తీర్చిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలో నంబూరు గ్రామం తెలుగు యువత నాయకుడు గుడిబండి హర్షవర్ధన్ రెడ్డి గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావాలి..ఎమ్మెల్యేగా ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గెలవాలి అని నంబూరు గ్రామంలోని నాగవరపు అమ్మవారి దేవస్థానంలో మొక్కొనగా శుక్రవారం మొక్కుబడి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మొక్కుబడి తీర్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు వలివేటి మురళి, పెదకాకాని సొసైటీ ప్రెసిడెంట్ మాగిరెడ్డి జయరామిరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఆటో డ్రైవర్ సేవలో పథకం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని ప్రభుత్వం ఈ నెల 4వ తేదీన శ్రీకారం చుడుతుందని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంపై శుక్రవారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు ఆదాయం తగ్గకుండా ఉండేందుకు ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈ పథకానికి అర్హులను ఇప్పటికే గుర్తించడం జరిగిందని చెప్పారు. శాసన సభ నియోజక వర్గం స్థాయిలో సైతం కార్యక్రమాలను 4వ తేదీన ఏర్పాటు చేయాలని అన్నారు. స్థానిక శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఆయన చెప్పారు. నిర్వహణకు అవసరమగు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

వైభవంగా దుర్గమ్మ తల్లి శోభాయాత్ర

విశాలాంధ్ర-తుళ్ళూరు : అమరావతి రాజధాని ప్రాంతంలోని తుళ్ళూరు మండల పరిధిలో దసరా పండుగ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దొండపాడు గ్రామంలో డీడీసీ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని కనకతప్పెట్లు, మేళతాళాలతో ఊరేగించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. యువత, మహిళలు, పెద్దలు అందరూ ఉత్సాహంగా పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.

గో సేవలో పీవీ సింధు

విశాలాంధ్ర-మంగళగిరి : పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయి బాబా మందిరం, గోశాలలను శుక్రవారం ఒలంపిక్ క్రీడల్లో రజిత పతకం సాధించిన తొలి భారతీయ మహిళ, పద్మశ్రీ పీవీ సింధు, దత్తసాయి దంపతులు, తండ్రి పీవీ రమణతో కలసి సందర్శించారు. సింధు దంపతులు బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మందిరం గోమాత- గోశాలను సందర్శించి గోవులకు దానా పెట్టారు. ఈ సందర్భంగా సింధు దంపతులను మందిరం చైర్మన్ పాతూరి నాగభూషణం శాలువాతో సత్కరించి, బాబా వారి చిత్రపటం, గోశాల ఆవు నెయ్యి అందజేశారు. అనంతరం సింధు మాట్లాడుతూ పెదవడ్లపూడి సాయి మందిరం విశిష్టత గురించి విన్నానని, తొలిసారి వచ్చి బాబా గారిని దర్శించుకోవడంతోపాటు గో సేవలో కూడా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గోమాత గోశాల కన్వీనర్ పాతూరి శ్రీనివాసరావు, యు బ్లడ్ వ్యవస్థాపకులు యలమంచిలి జగదీష్ బాబు, నాయకులు అన్నే శరత్, చల్లపల్లి కిరణ్, యేళ్ళ కిరణ్, మునునూరు ప్రసాద్, జవ్వాది అమ్మయ్య చౌదరి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో శాంతి కల్యాణం

విశాలాంధ్ర-దుగ్గిరాల: రైలుపేట మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శాంతి కళ్యాణం నిర్వహించారు. శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వామివారికి గ్రామానికి చెందిన పదుచూరి సత్య రంగయ్య, పద్మావతి దంపతులతో పాటుగా వారి కుమారులు రాజశేఖర్, నాగప్రియాంక దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. అర్చకులు వేదాంతం రామచంద్ర, శ్రీ భాష్యం సాకేత్ వేదమంత్రాలు నడుమ స్వామివారికి ఉంజలసేవ, విశ్వేక్షణపూజ, పుణ్యాహవచనం, వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా రైలుపేటకు చెందిన చుండూరు గోపాలరావు జ్ఞాపకార్థం వారి కుమారులు చుండూరు లక్ష్మణ కుమార్ స్వామివారికి వినియోగించే పట్టుచత్రాన్ని అందజేశారు.అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు 400 మందికి అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా 'లియాఫీ ఫార్మేషన్ డే'

విశాలాంధ్ర-గుంటూరువైద్యం: గుంటూరు అమరావతి రోడ్డులో ఉన్న ఏటీసీ హాలు నందు 'లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' (లియాఫీ) ఫార్మేషన్ డేను ఎల్ఐసి ఏజెంట్స్ ప్రెసిడెంట్ పులివర్తి సుబ్బారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జెవిఎస్ఎన్ సురేష్ బాబు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ఎల్ఐసి ఎప్పుడు ముందుంటుందన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ బి.మార్కండేయులు మాట్లాడుతూ జీవిత భీమా జ్యోతిని నలుమూలల వ్యాపింప చేస్తున్న ఘనత ఏజెంట్స్‌కే చెందుతుందన్నారు. గుంటూరు బ్రాంచ్ సెక్రెటరీ ఎస్.జగదీష్ మాట్లాడుతూ ఐక్యమత్యాన్ని పెంపొందించే మహా పర్వదినం లియాఫీ ఫార్మేషన్ డే అని అన్నారు. మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు, అదేవిధంగా సంస్థకు హితోతికంగా సేవలందించిన లియాఫీ ఏజెంట్లు ఎన్ఎస్ అలీ, దేవ్ ముదిబిద్రి, ఎ.కె పురకాయిస్తాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ట్రెజరర్ గార్లపాటి శ్రీనివాసరావు వందన సమర్పణ గావించారు. పసుమర్తి జగన్నాథం, పెనుమాక కోటేశ్వరరావు, గుంటూరు పరిశుద్ధరావు, పి.నాగేశ్వరరావు, జయప్రకాష్, సీహెచ్ వెంకటేశ్వర్‌రావు, యామినీదేవి సుమతి పాల్గొన్నారు.

జీఎస్టీ డేటా అప్‌లోడ్ చేయాలి : జేసీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం వివరాలను సక్రమంగా అప్ లోడ్ చేయాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై శుక్రవారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శాఖ తమకు నిర్దేశించిన కార్యక్రాలను ఆయా తేదీల్లో పకడ్బందీగా చేపట్టి, కార్యక్రమం పూర్తి చేసిన రెండు గంటల్లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. శాఖల వారీగా కలిగే ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించాలని, వాటి పోస్టర్లు ప్రదర్శించాలని, కరపత్రాలు పంపిణీ చేయాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవిన్యూ అధికారి ఖాజా వలి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నిడుముక్కలలో 73వ ఉరుసు మహోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : తాడికొండ మండలంలోని నిడుముక్కల గ్రామం దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక క్షేత్రంగా పేరుగాంచింది. 101 దర్గాలను కలిగిన పుణ్యస్థలంగా గుర్తింపు పొందిన ఈ ప్రాంతంలో హజరత్ పీరానేపీర్ దస్తగీర్ మహబూబ్ సుభాని అవు లియా బాబా 73వ ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేసినట్లు ఆయన మంగళగిరిలోని వారి కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేశారు. తొలి రోజు గుసుల్, చందనం పూయుట కార్యక్రమాలు జరుగనున్నాయి. రెండవ రోజు అక్టోబర్ 4వ తేదీ శనివారం రాత్రి 8 గంటలకు గంధం, అనంతరం అన్నసంతర్పణ భక్తిశ్రద్ధల నడుమ నిర్వహిస్తారు. చివరి రోజు అక్టోబర్ 5న దీపారాధన కార్యక్రమం వైభవంగా జరుగనుంది. ప్రతి రోజు ప్రత్యేక ప్రార్థనలు, ధార్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలు భక్తులను ఆకట్టుకునేలా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవంలో పాల్గొనే భక్తులకు అన్నపానీయాలు, రవాణా సౌకర్యాలు సమకూర్చేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామం మొత్తం విద్యుద్దీపాలతో అలంకరించబడింది. రాష్ట్రం నలుమూలలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ముస్లిం సోదరులు, ఇతర మతస్థులు వేలాదిగా తరలి వచ్చే అవకాశం ఉందని అంచనా. 101 దర్గాల పుణ్యక్షేత్రం నిడుముక్కలలో అవులియా బాబాల దయ వలన భక్తుల కష్టాలు, సమస్యలు తొలగిపోతాయని నమ్మకం. ప్రతి ఏటా ఉరుసు మహోత్సవం భక్తి, సౌహార్ద వాతావరణంలో జరిగి మతసౌభ్రాత్రానికి వేదిక అవుతుందని నిర్వాహకులు వివరించారు. హజరత్ షేక్ షబ్బీర్ బాషా తాజ్ ఫుల్ ఖాద్రి (101 దర్గా ముజవర్,ముతవల్లి) మాట్లాడుతూ "భక్తులందరూ ఈ ఉత్సవంలో భాగస్వాములు కావాలి. బాబా దువాల వల్ల సకల బాధలు తొలగిపోతాయి" అని తెలిపారు. అలాగే గుంటూరు, అమరావతి బస్ రూట్ల ద్వారా సులభంగా నిడుముక్కల దర్గాకు చేరుకోవచ్చని వివరించారు.

హాజీ మస్తాన్‌కు టీడీపీ నేతల సన్మానం

విశాలాంధ్ర-పొన్నూరు : సెప్టెంబరు 29, 30 తేదీలలో మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ సారధ్యంలో వికసిత్ భారత్ 2047లో భాగంగా పట్టణానికి చెందిన హాజీ షేక్ మస్తాన్ శుక్రవారం పొన్నూరు టీడీపీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. పొన్నూరు ఎక్స్ సర్వీస్మెన్ సర్వీస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2020లో స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను పట్టణంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, కమిషనర్ తదితరులు చేపట్టిన అనేక సేవా కార్యక్రమాలలో సంఘ సభ్యులతో పాటు పాల్గొని సంఘ అధ్యక్షులు మేజర్ సుబేదార్ హానరరీ లెఫ్టినెంట్ షేక్ మస్తాన్ కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా ఢిల్లీలో ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచనల మేరకు హాజీ మస్తాన్‌కు ఘనంగా సత్కరించారు. టీడీపీ పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్య క్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు పఠాన్ అహ్మద్‌ఖాన్, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు షేక్ బాజీ సాహెబ్, మైనార్టీ నాయకులు జానీబేగ్, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

విశాలాంధ్ర-వినుకొండ: ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల విజ్ఞప్తులను సావధానంగా ఆలకించిన జీవీ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం లభిస్తుందని, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం వల్ల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి..

విశాలాంధ్ర-వినుకొండ: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డ సంఘటన వినుకొండ సమీపంలోని బాలాజీ ఎస్టేట్ వద్ద చోటు చేసుకుంది...వివరాల్లోకి వెళ్తే వినుకొండ పట్టణంలోని ఇసుకవాగు బజార్‌లో నివాసం ఉంటున్న ఉప్పలపాటి రామాంజనేయులు, కార్తీక్ అన్నదమ్ములు వ్యక్తిగత పనుల నిమిత్తం శావల్యాపురం వైపు వెళ్తుండగా బాలాజీ ఎస్టేట్ సమీపంలో వేగంగా వచ్చిన కారు వీరు ప్రయాణిస్తున్న స్కూటీని ఢీ కొట్టింది దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి వినుకొండకు తరలిస్తుండగా మార్గమధ్యంలో రామాంజనేయులు మృతి చెందగా అతని తమ్ముడు కార్తీక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతుడు నూజెండ్ల మండలం ఉప్పలపాడు గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్‌గా వైద్య సేవలు అందిస్తున్నారు. వినుకొండలో నివాసం ఉంటున్నారు.

దోమల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఇంటి పరిసరాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని, తద్వారా పలు వ్యాధుల నుంచి విముక్తి పొందవచ్చని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎం వెంక టేశ్వర్లు చెప్పారు. శుక్రవారం పట్టణంలోని పోలిరెడ్డి పాలెం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు దోమల నివారణ పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ పగటిపూట దోమలు కుట్టడం వల్ల అనేక వ్యాధులు వస్తాయి కాబట్టి కాళ్లు చేతులు నిండుగా కప్పి ఉంచేలా దుస్తులు ధరించాల న్నారు. రాత్రిపూట అందరూ దోమతెరలు వాడాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె హైమావతి మాట్లాడుతు పాఠశాల ఆవాస ప్రాంతం, తరగతి గదులు, ఇంటి ఇంటి పరిసరాలు ఇంటి ఆవరణలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని నిల్వ నీటిలోనే దోమల లార్వాలు వృద్ధి చెందుతా యన్నారు. విద్యార్థులు ఇంటిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఖాళీ బకెట్లు కొబ్బరి బోండాలు ఖాళీ టైర్లు ఇంటి పైన ఉండే ఉపయోగించిన వస్తువుల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.శైలజ,పోటు శ్రీనివాసరావు. జి.ఆదిలక్ష్మి, కె.అరుణ సిహెచ్ నవ్య శ్రీ పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందజేయటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఒక వర్గానికి సంక్షేమ ఫలాలు అందజేసే క్రమంలో మరో వర్గం ఇబ్బంది పడకూడదన్న సద్దేశంతోనే ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమానికి వాహన మిత్ర పథకాన్ని అమలు చేయనున్నారని వెల్లడించారు. 'స్త్రీశక్తి' పథకం అమలుతో ఆటోలకు కాస్త డిమాండ్ తగ్గ వాటి యజమానులు నష్టపోతున్నామని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందారని గుర్తు చేశారు. వారిని ఆదుకోవడానికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున సాయం అందిస్తామని గతంలో ప్రకటించారని, ఆ హామీ అమలు దిశగా 4వ తేదీ వారి ఖాతాల్లో నగదు జమ కానున్నదని పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ సాయంలో కూటమి రికార్డు: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్రంలో పేదలకు సీఎంఆర్ఎఫ్ సాయం అందించడంలో కూటమి ప్రభుత్వం కొత్త రికార్డులు సృష్టిస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. వైకాపా అయిదేళ్లలో చేసిన సాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాదిన్నరలోనే అధిగమించడమే అందుకు నిదర్శనంగా పేర్కొన్నారు. ఇవినుకొండ నియోజకవర్గంలో అనారోగ్యం బారినపడి వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న బాధితులకు తన సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు శుక్రవారం ఆయన కొత్తపేటలోని తన కార్యాలయంలో పంపిణీ చేశారు. 49మంది లబ్ధిదారులకు రూ.31.89 లక్షల విలువైన చెక్కులు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 1036 మందికి రూ.7 కోట్ల 18 లక్షల 496 లబ్ధి చేకూరిందని చెప్పారు.

ప్రభుత్వ ఆస్పత్రులకు మంచి రోజులు....

కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ ఏడాదిన్నరలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన వైద్యులు, సిబ్బందినీ అందుబాటులో ఉంచామని ఆయన అన్నారు. గతంలో వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి రోజుకు 20 మంది మాత్రమే వచ్చేవారని, ఇప్పుడు రోజుకు 350-400 మంది వరకు వస్తున్నారని, ఉత్తమ వైద్య సేవలు అందించి నాణ్యమైన మందులను ఇస్తున్నారన్నారు. అర్హత కలిగిన వైద్యులు మంచి వైద్యం అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

బొల్లా వచ్చినా మంచి వైద్యం చేసి పంపిస్తాం...

కూటమి ప్రభుత్వం, తనపై, ప్రభుత్వ ఆస్పత్రులపై ఇష్టానుసారం మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా వచ్చినా మంచి వైద్యం చేసి పంపిస్తామన్నారు ఆయన. బొల్లాకు గుండె, మధుమేహం, బీపీ వంటి చాలా సమస్యలు ఉన్నాయని, ఎప్పుడు వచ్చినా ప్రభుత్వ ఆస్పత్రిలో మంచి వైద్యం అందిస్తామని చురకలు వేశారు. ప్రభుత్వ ఆస్పత్రులపై విష ప్రచారం చేయడం తగదని, బొల్లా బ్రహ్మనాయుడు రోజూ ఎన్డీఏ ప్రభుత్వంతో పాటు తనపై అసత్య ప్రచారాలు, విమర్శలు చేస్తున్నారని, అవి చేయక పోతే ఆయనకు నిద్రపట్టదని ఎద్దేవా చేశారు.

జీఎస్టీ 2.0తో ప్రజలకు ఎంతో ప్రయోజనం...

ఇదే సమయంలో జీఎస్టీ 2.0తో సామాన్య, మధ్య తరగతికి ఎంతో ప్రయోజనం చేకూరుతోందన్నారు. నిత్యావసర సరకుల ధరలు తగ్గుతున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలను రాష్ట్రంలో సీఎం చంద్రబాబు సమర్థంగా అమలు చేస్తున్నారన్నారు.

ప్రజలే రోడ్డు నిర్మించుకున్నారు..

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురం 14వ వార్డులో ప్రజలే తాజాగా రోడ్డు నిర్మించుకున్నారు. నాయకులు, అధికారులు పట్టించుకోకపోవడం, రాజకీయ కారణాల నేపథ్యంలో ఆ వార్డులో అభివృద్ధికి గ్రహణం పట్టింది. దాంతో సరైన రోడ్లు లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతు న్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ప్రజలు ముందుకు వచ్చి తాజాగా గ్రావెల్ రోడ్డును నిర్మించుకున్నారు. ఆ రోడ్డును శుక్రవారం ప్రారంభించిన వారిలో కౌన్సిలర్ షేక్ షరీఫ్, గద్దల వేదమణి, గరికపాటి వెంకట్ కుమార్, కోలా సాయి, గాజుల రాజశేఖర్, పల్లె కిరణ్, కౌశిక్, అప్పిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గాంధీ, సైదావలీ మేస్త్రి, అల్లాబక్ష్, ఇమాంవలీ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర-దాచేపల్లి : ఇంటర్ పూర్వ విద్యార్థులు పాతికేళ్ల తర్వాత కలిసిన అపూర్వ సంఘటన రాష్ట్రంలో తొలిసారి శుక్రవారం దాచేపల్లి పరిధిలో చోటు చేసుకుంది. నారాయణపురంలోని శ్రీ వికాస్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుకున్న 1999-2001 బ్యాచ్ విద్యార్థులు వంద మందికి పైగా కలిసి సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో స్థిరపడిన వారంతా తాజాగా కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ అంబటి శ్రీనివాసరావు, అధ్యాపకులు బాషా, మూర్తి, సన్నిబాబు, చిన్న వెంకటేశ్వర్లు, కేసన వెంకటేశ్వర్లు తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలను పూర్వ విద్యార్థులు గట్ల శ్రీనివాసరెడ్డి, షేక్ సైదావలి, వంశీ, రమేష్, ఆలేటి రాము తదితరులు పర్యవేక్షించారు.

పనులు గుర్తింపు గ్రామ సభ

విశాలాంధ్ర-దుర్గి : సచివాలయంలో శుక్రవారం సర్పంచ్ చాట్ల శాంత అధ్యక్షతన 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు గుర్తింపు ప్రక్రియ గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో పంచాయతీలోని పనికి హాజరు అవుతున్న కుటుంబాలకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో కనీసం వంద రోజుల పని, గ్రామ పంచాయతీలో మౌళిక వసతుల కల్పన నిమిత్తం అందరి భాగస్వామ్యంతో అవసరమైన పనులు గుర్తింపు ప్రాజెక్టు అనుమతి నిమిత్తం గ్రామ సభ ఏర్పాటు చేశారని ఫీల్డ్ అసిస్టెంట్ నూరె వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రత్నకుమారి, పెద్దలు రుద్రాల రవి, మారుగొండ్ల గోపాల్, వెలిదండి శ్రీనివాసరావు, ఉప్పు మణి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ పై ర్యాలీ

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ ట్రాక్టర్ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. వినుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ రవికుమార్, తహశీల్దార్ సురేష్ నాయక్, ఉద్యానవన అధికారి రసూల్, మండల వ్యవసాయ అధికారి జీ.వరలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో సుందర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ మురళీధర్, శ్రీహరి, ఏ ఈ ఓ ఆర్ అరిఫ్, అశోక్, పట్టు పరిశ్రమ శాఖ వారు విత్తనాలు ఎరువులు ,పురుగుమందుల డీలర్లు రైతు, సోదరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ట్రాక్టర్లు, టైర్లు, స్పేర్ భాగాలకు జీఎస్టీ 18% నుండి ఐదు శాతానికి తగ్గిందని ,బయోపెస్టిసైడ్స్ సూక్ష్మ పోషకాలు, వరి కోత యంత్రాలు ట్రాక్టర్ గొర్రు ,నాగళ్ళు జీఎస్టీ 12 శాతం నుండి ఐదు శాతానికి తగ్గించబడి రైతులకు కొనుగోలు చేయటానికి అందుబాటు ధరలోకి వచ్చాయని, రైతు సోదరులకు ఉపయోగపడుతుందని అన్నారు.

బొల్లా అర్థరహిత ఆరోపణలు మానుకోవాలి: మక్కెన

విశాలాంధ్ర-వినుకొండ: కూటమి ప్రభుత్వం, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, తనపై మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న అర్థరహిత, అసంబద్ధ ఆరోపణలు ఇకనైనా మానుకోవాలని జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు హెచ్చరించారు. వేలిముద్ర తప్ప ఏమీ తెలియని బొల్లా లారీ క్లీనర్ నుంచి అడ్డదారుల్లో ఎదిగారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో బొల్లా ఏం చేశారు? తాను, జీవీ ఎమ్మెల్యేలుగా వినుకొండకు ఏం చేశామో ఎప్పుడైనా చర్చకు సిద్ధమన్నారు. గాంధీ జయంతి సందర్భంగా వినుకొండలో బొల్లా చేసిన ఆరోపణలపై మీడియాతో మాట్లాడారు జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన. తమ కుటుంబం చేపల వ్యాపారంలో 50ఏళ్ల నుంచీ ఉందని ఆ విషయం తానెక్కడా దాచలేదన్నారు. అదనంగా ఆవుల పెంపకం, సేంద్రీయ వ్యవసాయం, వ్యాపారాలతో ఏం చేసినా న్యాయబద్ధంగా సంపాదిస్తున్నామన్నారు. బొల్లాలా స్మగ్లింగ్ చేసి, అడ్డొచ్చిన వారిని లారీలతో తొక్కించి, వడ్డీ వ్యాపారాలతో ప్రజల రక్తం, పీల్చి, కనబడిన భూములనల్లా కబ్జా చేసి ఎదగలేదన్నారు. 4సార్లు పార్టీ మారిన బొల్లా తనపై పార్టీ మారనంటూ విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఎరువులు లేవని, సొసైటీల్లో ఏదో జరిగిందని, గుండ్లకమ్మలో ఇసుక అక్రమాలని, ఆస్పత్రుల్లో మందులు అమ్ముకున్నారని రోజుకో ఆరోపణ చేస్తున్న బొల్లా ఒక్క దానికైనా ఆధారాలు చూపించారా అని మండిపడ్డారు. తిరుమల మిల్క్ డైరీ బొల్లా డైరెక్టర్ గా ఉన్న సమయంలో కల్తీ పాలు కేసులో కోర్టు చుట్టూ తిరిగింది నిజం కాదా అని మక్కెన ప్రశ్నించారు. అలాగే ఆనాడు గ్రామాలలో పాలు సేకరించి కేంద్రాలలో తక్కువ శాతం వేసి స్త్రీ శక్తిని దోచుకుంది అందరికీ తెలుసు అన్నారు. ఇప్పటికైనా బొల్లా చేసే ఏ ఆరోపణకైనా ఆధారాలు చూపిస్తే జీవీ, తాను చర్చకు సిద్ధమని, లేదంటే బొల్లా తప్పు ఒప్పుకుని క్షమాపణలు చెప్పాలన్నారు. సొసైటీ ఛైర్మన్ పెసల వెంకటనారాయణ, సొసైటీ ఛైర్మన్ తిరుమల శెట్టి బాలయ్య, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొంకూరి రోశయ్య పాల్గొన్నారు.

ఎ.కొండూరు మండలాభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-ఎ.కొండూరు: ఎ.కొండూరు మండలాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి కట్టుగా కృషి చేయాలని ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి కోరారు.శుక్రవారం ఎ. కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో జరిగిన మండల సర్వసభ్య సాధారణ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. మండలంలోని గ్రామాల అభివృద్ధి పై అధికారులు, సర్పంచులు,ఎంపీటీసీలు దృష్టి సారించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. జెడ్పీటీసీ భూక్యా గనియా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంలో పూర్తిగా కుంటూ పడ్డాయని విమర్శించారు.కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామ, వార్డు సచివాలయాలు, ఆరోగ్య సేవా కేంద్రాలు,రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు చేపడితే, ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం కొత్త పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధితో పిల్లలు పెద్దలు వయస్సుతో తేడా లేకుండా మృత్యువాత పడుతున్నారని, తిరువూరు, ఎ.కొండూరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్లలో నెఫ్రాలజిస్టులు, మందులు అందుబాటు లేకపోవడంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులు విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకోవటం వల్ల వారి ఆస్తులు కర్పూరం లా కరిగిపోతున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎ.కొండూరు మండలానికి ఫ్లోరైడ్ రహిత శుద్ధి చేసిన కృష్ణా జలాలు రూ.50 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తే, కూటమి ప్రభుత్వంలో పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. మండల కేంద్రమైన ఎ.కొండూరులో చైతన్య గొర్రెల మేకల పంపిణీ కేంద్రం అభివృద్ధికి ప్రభుత్వం నుండి మంజూరైన 2,లక్షల 62 వేల రూపాయల నిధులను సీసీ అమ్ములమ్మ దుర్వినియోగ పరిచినట్లు జెడ్పీటీసీ ఆరోపించారు. ఈ విషయంపై సొసైటీ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఉన్నత స్థాయి అధికారులు నేటి వరకు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దుర్వినియోగం అయిన నిధులను వెంటనే చేసి సీసీ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఎంపీడీవో బొజ్జ గాని శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సాధారణ సమావేశాలకు అధికారులు గైర్హాజరైతే షోకాజ్ నోటీసులు జారీ చేస్తానని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ సిద్ధం పద్మ, ఎంపీటీసీలు,సర్పంచులు, వివిధ శాఖల చెందిన అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

రీసర్వేపై అవగాహన గ్రామసభ

విశాలాంధ్ర-విస్సన్నపేట : త్వరలో నిర్వహించనున్న గ్రామ రీసర్వే కార్యక్రమంపై మండలంలోని తాతకుంట్ల గ్రామంలో శుక్రవారం అధికారులు అవగాహన గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో సర్వే విభాగం డిప్యూటీ తహశీల్దారు విజయభాస్కర్ రీసర్వే కార్యక్రమంలో రైతుల భూముల వివరాలు తేడా లేకుండా తమ శాఖ తీసుకుంటున్న జాగ్రత్తలు వివరించి, ఎటువంటి అపోహలకు ఆస్కారం లేదన్నారు. ఈ కార్యక్రమం ద్వారా త్వరలో రైతులకు ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి పొద్దుటూరి వెంకటేశ్వరావు, ఆర్ఐ బి.సుజాత, వీఆర్వో చెన్నారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు వీరమాచినేని కృష్ణప్రసాద్, గ్రామ ప్రముఖులు ఎన్.టి.వెంకటేశ్వరరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు పులపాక శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షుడు మేడా రాజశేఖర్, రైతు, ఎస్సీ విభాగం నాయకులు దమ్మాలపాటి సాంబశివరావు, కోలేటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

శివాలయం నందు అంతరాలయ దర్శనాలు రద్దు: ఆలయ ఈవో

విశాలాంధ్ర-నందిగామ: శ్రీ శుక శ్యామలాంబ సమేత రామలింగేశ్వర స్వామి అంతరాలయ దర్శనాలు శుక్రవారం నుండి నిలిపి వేస్తున్నట్లు ఆలయ ఈవో ప్రకటన ద్వారా తెలిపారు. నందిగామలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుఖ శ్యామలంబ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం శివాలయం నందు గత కొన్ని నెలలుగా దేవస్థాన నూతన ఉపాలయాలు నిర్మాణం తదితర మరమ్మత్తులు నిర్వహిస్తున్న సందర్భంగా స్వామి అమ్మ వార్లకి జరగవలసిన నిత్య కైంకర్యాలు యధావిధిగా జరుగుతాయని కేవలం భక్తులు అంతరాలయ దర్శనం మాత్రం నిలిపి వేస్తున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు. తిరిగి భక్తుల అంతరాలయ దర్శనం కార్తీకమాసం నుండి ప్రారంభించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు.

అమర"కు సన్మానం

విశాలాంధ్ర-కూచిపూడి: కృష్ణాజిల్లా పద్మశాలీయ సంఘం గౌరవాధ్యక్షునిగా కూచిపూడి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త, వైయస్సార్ కాంగ్రెస్ నాయకుడు కొండవీటి అమరబాలేశ్వరరావును నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం కూచిపూడిలో ఆ సంఘ వర్గీయులు ఆయనను శాలువాతోపుష్పగుచ్ఛంతో సన్మానించారు. కాటూరి శ్రీకాంత్, తుమ్మా ఈశ్వరరావు, తుమ్మల చర్లశేషు, చెరకు వెంకట లక్ష్మయ్య, కౌతవరపు సుబ్బారావు, కొండవీటి రాజ్యం పాల్గొన్నారు. కాగా కొండవీటి అమరబాలేశ్వరరావు భార్య కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, కూచిపూడి సర్పంచ్‌గా కొనసాగుతున్నారు.

మూత్ర విసర్జనశాలను తెరవాలి

విశాలాంధ్ర- మచిలీపట్నం: స్థానిక కోనేరు సెంటర్‌లో మూత్ర విసర్జనశాలను నిరుపయోగంగా ఉంచారు. గడిచిన రెండో తారీకు తెల్లవారు జామున నుండి మూడో తారీకు ఉదయం 9:00 వరకు మచిలీపట్నం కలకత్తా తర్వాత మచిలీపట్నంలోనే శక్తి పటాల ఆనవాయితీ నడుస్తుంది ఇటువంటి సందర్భంలో మహిళలు, వృద్ధులు, పురుషులు, పిల్లలు అందరూ కూడా స్థానిక కోనేరు సెంటర్ చేరుకునే పరిస్థితి ఇటువంటి స్థితిలో కాలకృత్యాలు తీర్చుకోవటానికి లేకుండా పబ్లిక్ టాయిలెట్‌కి తాళాలు వేసుకుని ఉండడం ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఒడుగు చైతన్య కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు దృష్టి పెట్టి ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన అన్నారు.

అమ్మవారికి బంగారు మంగళ సూత్రాలు బహుకరణ

విశాలాంధ్ర- కూచిపూడి: శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం(కూచిపూడి)లోని శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి ఒంగోలుకు చెందిన వేదపండితులు కీర్తిశేషులు కొండూరిశ్రీకృష్ణయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బంగారు మంగళ సూత్రాలు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గత మూడున్నర దశాబ్దాలుగా దేవాలయంలో దసరా నవరాత్రి వేడుకలలో పూర్ణ దీక్షాపరులుగా కొనసాగి పూజలు నిర్వహించిన శ్రీకృష్ణయ్యకు దేవాలయంతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. వారుదేవాలయ పాలకమండలి అధ్యక్షుడు కావూరు భానుమూర్తి చేతుల మీదుగా అర్చకులు పెరుమాడిపూర్ణచంద్రశేఖర శర్మ పెనుమూడి సతీష్ కుమార్ శర్మలకు అందజేశారు.

జీఎస్టీ 2.0పై విస్తృత అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర ప్రజలకు జీఎస్టీ 2.0పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా శుక్రవారం ఆచార్యరంగా నగర్ ప్రాంతంలో పర్యటించి జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు కరపత్రాలు అందజేసి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన పాతప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు, భగత్‌సింగ్ నగర్ రోడ్డు, జివిస్ రాజు రోడ్డు, అజిత్‌సింగ్ నగర్ ఫ్లైఓవర్, డాబాకోట్లు సెంటర్, మాకినేని బసవపున్నయ్య స్టేడియం ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ.15 వేలు వరకు ఆదాచేసే అవకాశం ఉందని, వ్యాపారులకు అమ్మకాలు పెరుగుదల ఉంటుందని, దేశవ్యాప్తంగా తక్కువ జీఎస్టీ రేట్లు వర్తిస్తాయని రోజువారి ఉపయోగించే చాలా వస్తువులపై జీఎస్టీ 0 లేదా ఐదు శాతం, ప్రధానంగా రెండు పన్నుల స్లాబ్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.షమ్మీ, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్, సిడిఓ-3 ఉమామహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు కిందపడి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టే బుల్ వైఎస్‌వీఎస్ ప్రసాద్ శుక్రవారం తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం గుణదల రైల్వేస్టేషన్ చివరఉన్న రైల్వే ట్రాక్ వద్ద సుమారు 25 సం.లు ఉన్న యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందింద న్నారు. ఘటనస్థలం వద్దకు వెళ్లి పరిశీ లించగా మృతుడు రెండు ముక్కలుగా పడి ఉన్నాడు.ఎత్తు 5.6 అడుగులతో చామన ఛాయరంగు కలిగి ఉన్నాడు. శరీరంపై బ్లూకలర్ ప్యాంట్ మాత్రమే ధరించి ఉన్నాడు. అంతకు మించి వివరాలు లభ్యం కాలేదు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుల వివరాలు తెలిసినట్లయితే విజయవాడ రైల్వే పోలీస్ స్టేషన్లో గాని 9440627544, 9491736189 లో సంప్రదించాలని ఆయన కోరారు.

దసరా ఉత్సవ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ లో దసరా ఉత్సవ హుండీ లెక్కింపు ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరుగుతుందని ఆలయ ఈవో శీనా నాయక్ శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. మహా మంటపం 6వ అంతస్తులో హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం ఉంటుందని కార్యనిర్వహణాధికారి అండ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వి.కె.శీనానాయక్ తెలియజేసారు.

ముగిసిన దేవీ నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర- విస్సన్నపేట : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారంతో ముగిసాయి. విజయదశమి రోజున అమ్మవారిని రాజరాజేశ్వరిగా అలంకరించి భక్తులు పూజలు నిర్వహించారు. స్థానిక కనకదుర్గ దేవాలయం, పుట్రేల మారెమ్మ దేవాలయం, విస్సన్నపేట చంద్రశేఖర స్వామి దేవాలయాల్లో పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. మండలం లోని పలు గ్రామ కూడళ్లలో, విస్సన్నపేట గ్రామంలోని పలుచోట్ల ఏర్పాటు చేసిన నవరాత్రి పందిళ్ల వద్ద భక్తులు పెద్దఎత్తున పూజలు చేపట్టారు. స్థానిక సానం వారి వీధిలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద నవరాత్రులను పురస్కరించుకుని గురువారం తాతకుంట్ల గ్రామంలో పెద్దఎత్తున అన్నసమారాధన, శుక్రవారం ఊరేగింపు నిర్వహించారు.

విశాలాంధ్ర

గాంధీ ఆశయాలు ప్రపంచానికి ఆదర్శప్రాయం

– మహాత్మా గాంధీ దేవాలయంలో గాంధీ జయంతి వేడుకల్లో రాంపిళ్ల జయప్రకాష్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మహాత్మా గాంధీ ఆశయాలు ప్రపంచానికే ఆదర్శప్రాయమని ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, మహాత్మా గాంధీ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ల జయప్రకాష్ అన్నారు. గురువారం విజయవాడ పాలఫ్యాక్టరీ సమీపంలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ దేవాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని సత్యం అహింసలే ఆయుధాలుగా మహాత్మా గాంధీ గడగడలాడించి భారత దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహనీయుడని కొనియాడారు. తన తాత సయ్యద్ రాంపిళ్ల అప్పలస్వామి, తన తల్లిదండ్రులు సర్దార్ రాంపిళ్ల సూర్యనారాయణ- నరసాయమ్మ దంపతులు స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులని, వారి వారసులుగా తమ కుటుంబం గాంధీ మార్గంలో పయనిస్తోందని చెప్పారు. రానున్న కాలంలో మహాత్మా గాంధీ దేవాలయాన్ని మరింతగా అభివృద్ధిపరిచి ఇక్కడఅనేక దేశభక్తి కార్యక్రమాలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ప్రముఖ మెజీషియన్ ఎస్ ఎన్ రోహిణి కాంత్ (చిన్ని)ని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. రోహిణి కాంత్ మాట్లా డుతూ కళాకారులకు గాంధీ దేవస్థానం అధ్యక్షులు రాంపిళ్ళ జయప్రకాష్ అండదండగా నిలవడం తమకు ఎంతో ఉత్సాహం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన హనుమ, తమ్మిన సోనియా, ప్రముఖ వ్యాపారవేత్త తమ్మిన మారుతి, కళాకారులు ఎస్.కె.హుస్సేన్, సింహాద్రి, తొత్తడి సతీష్, శ్రీనివాసరావు, రమేష్, శ్రీరామ్ పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణ పేదలకు వరం : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి : జీఎస్టీ సంస్కరణ బడుగు బలహీన వర్గాల నిరుపేదలకువరమని పెడన నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ సంస్కరణల ద్వారా రైతులకు, ప్రజలకు జరిగే ప్రయోజనాలను వివరించేందుకు బంటుమిల్లి మండలం బంటుమిల్లి గ్రామంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ సంస్కరణలతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుతాయాని తద్వారా పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు. జీఎస్టీను తగ్గించటం ద్వారా సామాన్యులకు ఆర్థిక ప్రయోజనంతో పాటు పొదుపు పెరుగుతుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఒకపక్క సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ నేడు మరొక పక్క సూపర్ జీఎస్టి సంస్కరణలను తీసుకొచ్చి ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడు మధు మృతి

విశాలాంధ్ర-తిరువూరు: పట్టణ సీపీఎం నాయకుడు కళాకారుడు సమాజ సేవకుడు నల్లమోలు మధుసూదనరావు (మధు) 78 అస్వస్థతతో విజయవాడ ఆసుపత్రిలో మృతి చెందగా శుక్రవారం ఆయన స్వగృహానికి భౌతిక కాయాన్ని తరలించారు. వీరికి భార్య, కుమారుడు కుమార్తెలు ఉన్నారు. మధు దీర్ఘకాలంగా పట్టణ సీపీఎం నాయకుడిగా పార్టీకి విస్తృతంగా పాటు పడ్డారు. ప్రజా కళాకారుడిగా అనేక కళారూపాలు ప్రదర్శించారు. నడిమి తిరువూరు కోపరేటివ్ సొసైటీలో డైరెక్టర్‌గా పనిచేశారు. వీరి మృతికి రాష్ట్ర సీపీఎం నాయకులు బి ఆర్ తులసీ రావు, జిల్లా సీపీఎం నాయకుడు ఎస్ నాగేశ్వర్ రెడ్డి, సీనియర్ సీపీఎం నాయకుడు, మండల సీపీఎం కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, ఎస్.వి.భద్రం, ఆకులరవి, సాంబార్ వెంకటేశ్వర్లు, సీహెచ్ వీరారెడ్డి, జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకయ్య, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరు వెంకటేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, కాంగ్రెస్ నాయకులు, ఉప్పలపాటి లక్ష్మీప్రసాద్, పల్లెపాటి శ్రీనివా సరావు, బొడ్డు ప్రకాశరావు, జీవన్‌బాబు, మాజీ సర్పంచ్ ఉయ్యూరి అనసూయ, భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు.

కాపు బలిజ సామాజిక వర్గ సమస్యలను పరిష్కరించాలి

- జీఓ 5 పూర్తిగా రద్దు చేయాలి
- కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్): కాపు బలిజ సామాజిక వర్గం దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పరిష్కరిం చాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ దొమ్మ రులను గిరి బలిజగా మార్చి ప్రభు త్వం ఇచ్చిన జీ ఓ నెంబర్ 5పై స్టేటస్ కో ఇచ్చి జీఓ 7 ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఇందుకు కృషి చేసిన ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. గిరి బలిజ పేరుతో బలిజ, కాపువర్గాలను అవమానించారని ఆవేదన వ్యక్తం చేసారు.కాపు వర్గాల సమస్యలు అనేకం ఉండగా కొత్త సమస్యలను తెస్తున్నారని దశాబ్దాల నుండి ఉన్న సమస్యలు వెంటనే పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేసారు.కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు ఉన్న సమస్య బీసీ రిజర్వేషన్ ద్వారా పరి ష్కారం చూపాలన్నారు.కూటమి ప్రభుత్వం కాపు కార్పొరేషన్‌కు ఇస్తా మని ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చెయ్యాలని, కాపు భవ నాల నిర్మాణం పూర్తి చేయాలని,కృష్ణ జిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహన రంగా నామకరణం చెయ్యాలని, జనాభా దమాషా ప్రకారం నామి నేటెడ్ పదవుల్లో, రాజకీయ పదవుల్లో ప్రాధాన్యత నివ్వాలని, డిమాండ్ చేసారు. ఉద్యోగులుగా ఉన్న కాపు లకు ప్రాధాన్యత గల స్థానంలో పోస్టి ంగ్ ఇవ్వాలన్నారు.గిరి బలిజ జీవో 5 తొలగించాలని కోరుతూ ఉద్యమానికి మద్దతు తెలిపిన శ్రీ కృష్ణ దేవరాయ కాపు ఉద్యోగుల సంఘం కన్వీనర్ సోమరౌతు రామకృష్ణ కి, ఇతర కాపు నాయకులకు ఉద్యమ వంద నాలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్, కడప జేఏసీ నాయకులు సమతం రాము, చందు భావనా రాయణ, కేటీనీడు భాస్కర్, రాధా రంగా మిత్రమండలి ముళ్ళపూడి నాగేశ్వరరావు, సుంకర సాంబశివ రావు, చందు భావన్నా రాయ, పంచకర్ల రాంబాబు, ఆటో నగర్ అధ్యక్షులు రాజనాల బాబ్జి, తోట సంబశివరావు,కొండి శెట్టి రాజేంద్ర, ప్రయివేట్ స్కూల్స్ సంగం అధ్యక్షులు సాయి, రాష్ట్ర సెక్యూరిటీ అధ్యక్షులు సుమన్, కంది నాయుడు, పెన్నేరు దామోదర్, కటకం ధర్మా రావు, గంటా సాయి వరప్రసాద్, ఎర్రం శెట్టి అంజిబాబు, వెంకట, నానాజీ, పురం శెట్టి బాబ్జి, కుటుంబరావు, పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఇటీవల కృష్ణానదికి వరద కారణంగా లంకపల్లి ఐనపూరు ఐలూరు గ్రామాల రైతులు తమ పంట వరదపాలైందని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైసీపీ పామర్రు నియోజకవర్గ రైతు విభాగపు అధ్యక్షుడు మర్రి బాబురావు కోరారు. శుక్రవారం లంక పొలాలను నాయకులు పరిశీలించి వరి బెండ వంగ మిర్చి చెరకు పసుపు సుమారు మూడువందల ఎకరాలు ముంపునకు గురయ్యాయని ప్రభుత్వం స్పందించి ఎకరానికి రూ.35వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, అబ్దుల్ అజీజ్, పి.వంశీకృష్ణ యం.మహేష్, జె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నూతన కార్యాలయం ఏర్పాటు

విశాలాంధ్ర-తిరువూరు: టౌన్& రూరల్ టీడీపీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభానికి సిద్ధం చేస్తున్న కూటమి నాయకులు నూతన టీడీపీ కార్యాల యం ప్రారంభ పూజా కార్యక్రమం శుక్రవారం రూరల్& టౌన్ నాయకులు నిర్వహించారు. ఆదివారం ప్రారంభం కానున్న ఈ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఎంపీ కేశినేని శివ నాథ్ చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వారిచే ప్రారంభించ బడుతుందని పార్టీ నాయకులు వెల్లడించారు. కార్యక్రమంలో టౌన్ పార్టీ నాయకులు,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపు వ్యవసాయ రంగానికి ప్రయోజనం

విశాలాంధ్ర-గన్నవరం: జీఎస్టీ 2.0 సంస్కరణలతో వ్యవసాయం, అనుబంధ రంగాల వారికి కలిగే ప్రయోజనాలను గురించి శుక్రవారం గన్నవరం మండలం పురుషోత్త పట్నం గ్రామంలో రైతులకు అవగాహన, ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెనమలూరు సర్కిల్ వాణిజ్య పన్నుల శాఖ సిటిఓ పి లక్ష్మీ మాధవి మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 సంస్కరణలతో వ్యవసాయం, అనుబంధ రంగాలకు ఎంతో ఊరట కలుగుతుందని, ట్రాక్టర్లు ట్రాక్టర్ పనిముట్లు ఇతర వ్యవసాయంత్ర పరికరాలు, కొన్ని రకాల ఎరువులు తయారీ ముడి పదార్థాలు, కొన్ని రకాల బయో పురుగు మందుల ధరలు కూడా తగ్గు తాయని, రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి, రైతులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు సర్కిల్ డీసీటీఓ బి. కిరణ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి స్వర్ణలత, ఈ ఓ పి ఆర్ డి టీ భారతి పంచాయతీ కార్యదర్శి కే ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి కె శివప్రసాద్ , గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు జి సాగర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ పై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

విశాలాంధ్ర పెదపారుపూడి : స్థానిక పిఏసిఎస్ సొసైటీ హాలు ప్రాంగణంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ పన్ను రూపంలో సవరణ చేసిన విధానంను మండలంలోని వినియోగదారులకు, వ్యవసాయదారులకు, అన్ని రంగాలలో చేస్తున్న కొనుగోలు వస్తువులపై జీఎస్టీని అతి తక్కువగా తగ్గించిన విధానాన్ని ఎమ్మెల్యే శుక్రవారం వివరి ంచారు. మండల వ్యవసాయ అధికారి ఆంజనే యరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డ్వామా పిడి ప్రసాద్, ఉద్యానవన జిల్లా శాఖ అధికారిణి జ్యోతి, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ సునీత, డిప్యూటీ ఎంపీడీవో వంగ శ్రీనివాస్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, పిఎసిఎస్ సొసైటీ సెక్రటరీ నాగరాజు, పామర్రు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిలక ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా, మండల పశు వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

"ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్ల విషయమై దిశ నిర్దేశం చేశారు. ఈనెల 4వ తేదీన జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఈ నెల 4వ తేదీ శనివారం ఉదయం 11గంట లకు విజయవాడ లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి అనుగుణంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో సంబంధిత శాసనసభ్యులతో సమన్వయం చేసుకుని "ఆటోడ్రైవర్ల సేవలో" కార్యక్రమాన్ని నిర్వహిం చాలన్నారు.ప్రతి నియోజకవర్గంలో లబ్దిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొనేలా ఆహ్వానం పంపాలని, లబ్దిదారుల కు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు చేయాలని, రాష్ట్ర స్థాయి కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం కు పెద్ద ఎల్ఈడీ స్క్రీన్ లను ఏర్పాటు చేసి అన్ని నియోజకవర్గాల కార్యక్రమాలను సమన్వయం చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, డీఎల్డిఓలు, రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

మహిళ హత్య మిస్టరీ ఛేదించేందుకు రెండు బృందాలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మసాని నగర్ వెనుక ఉన్న డ్రైయిన్ లో ముక్కలు ముక్కలుగా పడి ఉన్న మహిళ మృత దేహం కేసులో మిస్టరీని ఛేదించేందుకు రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. రెండు రోజుల క్రితం డ్రైయిన్ లో గుర్తు తెలియని మహిళ తల, కాళ్ళు, చేతులు, నడుము భాగాలను ముక్కలు ముక్కలుగా కోసి పడేసిన విషయం తెలిసిందే. ఈ కేసును సీపీ రాజశేఖర్ బాబు సీరియస్ గా తీసుకుని వెంటనే ఛేదించేలా రెండు ప్రత్యేక బృందాలను నియమించారు. ఈ మేరకు రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు ఇటీవల నమోదైన మహిళల మిస్సింగ్ కేసులు పరిశీలించడంతోపాటు ఇతర సాంకేతిక ఆధారాల సాయంతో విచారణ చేపట్టారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIJAYAWADA

A.C.P.NO.61/2025

BETWEEN:

M/S. MARGADARSI CHIT FUND PVT. LTD. Rep by it's Sr. Manager cum Foreman, LABBIPET BRANCH, VIJAYAWADA-10. - DISPUTANT

And

MR. VADLAMUDI RAMJI & OTHERS - OPPONENTS

OPPONENT NO.2

MR. SINGAMPALLI SRINIVASA RAO

S/o. S.Venkateswara Rao, D.No.2-94, Arugolanu, Bapulapadu Mandal, Krishna Dist-521 110.

Please take notice that the above Dispute filed by the Disputant of Recovery of **Rs.6,00,802/-** with subsequent interest, costs, etc., posted to **10-10-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp: Priya Children Hospital, Pantakaluva Road, Patamata, Vijayawada -10 at **10:30 A.M on 10-10-2025** either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

(By Order of the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator)

Sunkara Rajendra Prasad,
Advocate for Disputant,
#33-14-2A, Kadiyalavari Street, Seetharampuram, Vijayawada-520002.
Vijayawada, Dt : 03-10-2025

జడ్పీ ఆట స్థలంలో సీసీ రోడ్డు నిర్మాణం నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఏ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో జడ్పీ ఆట స్థలంలో నిర్మిత మవుతున్న సీసీ రోడ్డు నిర్మాణాన్ని అధికారులు నిలుపుదల చేయాలని ఎన్టీఆర్ జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు మేకల డేవిడ్ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పి రామకృష్ణ, సీఐటీయూ నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, పూర్వ విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి బొజ్జ గాని శ్రీనివాసరావు శుక్రవారం జెడ్పీ సీసీ రోడ్డు నిలుపుదల విషయమై వినతి పత్రం అందజేశారు. అలానే దాతలు ఇచ్చిన జడ్పీ ఆట స్థలం మధ్యలో గుండా సీసీ రోడ్డు నిర్మాణం చేపడితే చూస్తూ ఊరుకోమని గ్రామ ప్రజలు పూర్వ విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి జిల్లా కలెక్టర్ను కలిసి పూర్తి సమాచారాన్ని అందిస్తామన్నారు. ఒక భూస్వామి భూమిలోకి వెళ్లడానికి ఈ ఆట స్థలంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు తప్ప అక్కడ ఉన్న గిరిజ నులు పై ప్రేమతో రోడ్డును నిర్మాణం చేపట్టడం లేదన్నారు. 2017 నుండి ఈ రోడ్డు నిర్మాణం పై సీపీఎం, సీపీఐతో పాటు పూర్వ విద్యార్థులు పోరాడుతూనే ఉన్నారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలం లోనే జడ్పీ ఆటస్థలం మధ్య నుండి రోడ్డు నిర్మాణం చేయడం హేయమైన చర్య అని అన్నారు. కనీసం గ్రామంలో గ్రామ సభను నిర్వహించకుండా అడ్డగోలుగా తీర్మానాలు ఎలా ఇచ్చారని అధికారుల తీరును తప్పు బట్టారు. కోట్ల విలువ చేసే ఆట స్థలాన్ని నాశనం చేస్తే ఊరుకునేది లేదని సీసీ రోడ్డు నిర్మాణం పై అధికారులు చర్యలు తీసుకొని నిలుపుదల చేసి వేరే మార్గం గుండా రోడ్డుకు అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

ఛలో విజయవాడను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- విస్సన్నపేట : ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 7న తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన ప్రచార పత్రాలను శుక్రవారం విస్సన్నపేటలో ఆవిష్కరించి, ప్రదర్శించారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు, విద్యా వ్యవస్థలో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్దాలనే పలు డిమాండ్లతో ఈ ఆందోళన చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళ స్నానం చేస్తుంటే... సెల్‌ఫోన్‌తో వీడియో తీసిన వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్న మహిళ వీడియోను చిత్రీకరించిన వ్యక్తిని విజయవాడ గవర్నర్‌పేట పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ మహిళ కుటుంబంతో కలిసి గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని తాజ్‌లాడ్జీలో రూమ్‌లో దిగారు. బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్న సమయంలో పక్కా రూమ్‌లో ఉన్న వ్యక్తి వీడియో తీస్తున్న సమయంలో మహిళ గమనించి కేకలు వేసింది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే పక్క రూమ్‌లో వెళ్లి చూసిసరికి ఆ వ్యక్తి పరారైయ్యాడు. మహిళ ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పల్నాడు జిల్లా ధరణికోటకు చెందిన పీత అంకమ్మరాజును అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్ సీజ్ చేశారు. అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పెడన : రాష్ట్ర ప్రభుత్వం పశువులకు సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అందిస్తున్న యాక్షన్ పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని లైవ్ స్టాక్ ఆఫీసర్ ఏ. వెంకటేశ్వరరావు సూచించారు. శని, ఆది, సోమవారాల్లో పెడన మండల పరిధిలోని దిరిసే పల్లి, ఎస్సీ పల్లి, పెనుమల్లి గ్రామాల్లో మూడు టీములుగా ఏర్పడి పశువులకు గాలి కుంట్లు వ్యాధి సోకకుండా వ్యాక్సిన్లు ఇస్తున్నామన్నారు.

న్యాయవాద వృత్తికి వన్నె తెచ్చిన గాంధీజీ

▪ ఏకే భాషా

విశాలాంధ్ర-విజయవాడ: చిన్న వయస్సులోని న్యాయవాద రంగంలోకి ప్రవేశించి ఆ వృత్తికే మహాత్మా గాంధీ వన్నె తీసుకువచ్చారని ది బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏకే భాషా కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ 156 జయంతిని పురస్కరించుకుని ది బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఏకే భాషా అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు బెజవాడ బార్‌లో ప్రాక్టీస్ చేసిన న్యాయమూర్తులు బి సాదు బాబు, జి దీన బాబు, రత్న కుమార్, పి లలిత అతిథులుగా హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏకే భాషా మాట్లాడుతూ న్యాయవాద వృత్తితోపాటు ప్రజా సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి ప్రజా సంరక్షణ కోసం అసువులు బాసారని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయన బాటలోనే నడుస్తూ అహింస సత్యమేవ జయతే అనే ధర్మాలను పాటించాలని సూచించారు. బిబిఏలో న్యాయవాద వృత్తి చేసి న్యాయమూర్తులుగా ఎదిగి మరల అసోసియేషన్‌కి రావటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. బెజవాడ బార్ అసోసియేషన్ ఎంతో ఉత్తమమైనదని ఎంచుకున్న వృత్తిలో కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నామని , జూనియర్ న్యాయవాదులుగా ఉన్నవారు ఈ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గాంధీ ఉత్సవ పేరుతో బిబిఏలో నాలుగు రోజులు ముందు నుంచే ఆయన స్మృతులను గుర్తు చేసు కుంటూ సబర్మతి ఆశ్రమాన్ని ఏర్పాటు చేయటం స్ఫూర్తిని నింపిందన్నారు. వాటితో పాటు గాంధీ జీవిత చరిత్రను ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం నాటి అనుభవాలు స్మరించుకోవడం అద్భుతంగా ఉందన్నారు. సీనియర్ న్యాయవాదులు భవనారాయణ, డేవిడ్ రత్న కుమార్, ఉమా మహేశ్వర్, ముత్యాల రామారావులను న్యాయమూర్తులు ఘనంగా సన్మానించారు. తొలుత ఈ కార్యక్రమంలో భాగంగా కూచిపూడి నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ బార్ అసోసియేషన్ గవర్నమెంట్ బాడీ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అమ్మవారి ఉత్సవాలు

విశాలాంధ్ర-చల్లపల్లి: శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ముగిశాయి. 11 రోజులపాటు అమ్మవారిని వివిధ అవతారాలలో అలంకరించి విశేష పూజలు చేశారు. విజయ దశమి రోజున దేవాలయాల్లో శమీపూజ నిర్వహించారు. చల్లపల్లిలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఊరేగింపు ఉత్సవం సంబరంలా సాగింది. చల్లపల్లి పురవీధుల్లో అమ్మవారికి ఊరేగింపు ఉత్సవం నిర్వహిం చగా, భక్తులు స్వాగతం పలికి పూజలు చేశారు. రాజమండ్రికి చెందిన నిడదవోలు ఆనందరావు గ్రూపు కళాకారులు వేషధారణలతో, నృత్యవిన్యాసాలతో ఆకట్టుకున్నారు. శుక్ర వారం మధ్యాహ్నం ఆలయంలో భక్తు లకు అన్న సమారాధన జరిగింది. కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొల్లిపర మధు, అన్నవరపు పాండురంగారావు, ఉడత్తు బాబు, జూపూడి సాయి, వరదా హరిగోపాల్, కొల్లిపర నరేంద్ర, వరదా రాజశేఖర్, రాంప్రసాద్, జల్లూరు ప్రసాద్, చుండూరు ప్రభాకర్‌లు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

CHANGE OF SURNAME & NAME

I, **Mohammad Khaza Nasiruddin Niaz** (Old Name), S/o. Mohammed Azizuddin Ahmed residing at # 101, Lakshmi Nilayam, Manikanta Nagar, KV Kandrika, Vijayawada, NTR District-520015 India. I have changed my name to **Mohammed Khaja Naseeruddin Niaz** (New Name). Hence forth I will be known as **MOHAMMED KHAJA NASEERUDDIN NIAZ**

సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్

విశాలాంధ్ర-విజయవాడ: తదుపరితరం జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలు, తగ్గిన పన్ను రేట్లతో రైతులకు కలిగే ప్రయోజనాల తెలియజేసేందుకు జిల్లా స్థాయి అధికా రులు శ్రీకారం చుట్టారు. సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' సందేశం సమాజంలోని ప్రతి రైతుకి చేరేలా చూసుకోవడానికి వ్యవసాయ, అనుబంధ శాఖల సమన్వయ భాగస్వా మ్యంతో జిల్లా స్థాయి కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి రెవిన్యూ ఆఫీసరు, సిపిఓ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లాఉద్యానశాఖ అధికారి, జిల్లా పశుసం వర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. ఈ నెల 1, 3వ తేదీల్లో జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతు లకు విస్తృత అవగాహన కల్పించే నిమిత్తం ట్రాక్టర్ ర్యాలీలు, వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనలు చేపట్టారు. ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాల ప్రదర్శన నిర్వహించడంతో పాటు, సవరించిన జీఎస్టీ ప్రకారం ప్రత్యక్ష ధరల పోలికతో సంబంధిత సమాచారం చేకూరిన ప్రయోజనా లను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. జీఎస్టీ 2.0 ప్రకారం కలిగిన ప్రయోజనాలను వివరిస్తూ ఉద్యానవన శాఖ ఉత్పత్తులు, సూక్ష్మ సేద్య పరికరాలు, మత్స్యసంబంధిత ఉత్ప త్తులు, పశుసంవర్ధకశాఖ ఉత్పత్తులు ప్రదర్శించారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలి

మంత్రి లోకేష్‌తో ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి మంత్రి నారా లోకేష్‌ను కోరారు. శుక్ర వారం మంత్రి లోకేష్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలుసుకుని, తాజా రాజకీయ అంశాలు, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమా లపై చర్చించి, నియోజకవర్గ అభివృద్ధి కోసం పలు ముఖ్యమైన వినతి పత్రాలను నారా లోకేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరులో బీసీ భవన్ నిర్మాణం, భూగర్భ మురుగునీటి పారుదల ప్రాజెక్టు, అంబేద్కర్ భవన్ అండ్ స్టడీ సర్కిల్, నార్ల వెంకటేశ్వరరావు ఆడిటోరియం తదితర ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోయాయి. అవి పూర్తయితే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. వాటిని తిరిగి ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని కోరారు. తప్పనిసరిగా సహాయ, సహకారాలు అందిస్తానని మంత్రి లోకేష్ హామీనిచ్చినట్టు ఎమ్మెల్యే మాధవి తెలిపారు.

ఇంద్రకీలాద్రిపై ముగిసిన దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బెజవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. దుర్గమ్మ అంటేనే దసరా ఉత్సవాల్లో 11 అలంకరణలతో పూజలందుకున్న జగన్ మాతకు శాస్త్రోక్తంగా పూర్ణాహుతి కార్యక్రమంతో దసరా ఉత్సవాలు ముగి ంచారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ దాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో శీనా నాయక్ పాల్గొన్నారు. ఆలయ స్థాన చార్యులు విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ పర్యవేక్షణలో పండితులు ఇంద్రకీలాద్రి యాగశాలలో పూర్ణాహుతి..కలశ ఉద్వాసన ఇతర వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. రాజరాజేశ్వరిదేవి అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

తెప్పోత్సవం:విజయ దశమి రోజున బెజవాడ ఇంద్రకీ లాద్రిపై శ్రీరాజరాజేశ్వ రిదేవి రూపంలో అమ్మ వారు భక్తులకు దర్శన మిచ్చారు. తెల్లవారుజామున నుండి రాత్రి 11గంటల వరకు లక్షలాది మంది భక్తులు దర్శనానికి తరలివచ్చారు. భవానీ భక్తుల రద్దీ పెరిగింది. సాయంత్రం వేళ కృష్ణానదిలో తెప్పోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.కృష్ణానదిలో వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో నదీ విహారాన్ని రద్దు చేసి నిలకడగా దుర్గాఘాట్‌లోనే హంస వాహనాన్ని ఉంచి శ్రీగంగా పార్వతీ సమేత దుర్గామల్లేశ్వరుల ఉత్సమూర్తులను పూజలు చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల ధర్నా

విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం : కృష్ణాజిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు తమ హక్కుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణాజిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహి ంచారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల న్యాయ పరమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. జీఓ 99 ద్వారా కోత విధించిన ఇన్ సర్వీస్ పీజీ కోటాను పునరు ద్ధరించాలని, ట్రైబల్ అలవెన్స్ 104 సంచార చికిత్స అలవెన్స్ నోషనల్ ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ అధ్యక్షురాలు డా. దీప్తి మోటూరు పిహెచ్‌సి, జనరల్ సెక్రటరీ డా. చరణ్ తేజ్ నిమ్మ కూరు పిహెచ్‌సి, డా. నిరీక్షణ, తేజ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం

- ఆటో కార్మికులకు రూ.15వేలు ఆర్థికసాయం
- లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ, కలెక్టర్, నగర పోలీస్‌కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది. శనివారం నగరంలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు లాంఛ నంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు సంవత్స రానికి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సింగి నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో సభ ఏర్పాట్లను శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ జి లక్ష్మీశ, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆటో కార్మికులకు గత ప్రభుత్వ కాలంలో కేవలం రూ.10 వేలు మాత్రమే ఇచ్చారని, కాని ప్రస్తుత కూటమి ప్రభుత్వం 50శాతం అదనంగా ఇస్తూ, డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు మరోసారి నిరూపిస్తోంద న్నారు. లబ్ధిదారుల సంఖ్య కూడా 30 వేల వరకు పెంచడం ద్వారా మరింత మంది డ్రైవర్లు ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకుందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక డ్రైవర్లకు మేలు కలిగించే పలు నిర్ణయాలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా, రాష్ట్రంలోని రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు ఖర్చు చేసి డ్రైవర్లకు గుంతల రోడ్ల సమస్య నుండి విముక్తి కలిగించిందని అన్నారు. అలాగే గత ప్రభుత్వంలో వాహనదారులపై మోపిన భారీ గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించడం ద్వారా డ్రైవర్లకు గణనీయమైన ఉపశమనం కల్పించిందని ఆయన గుర్తుచేశారు. ఈ పథకం మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల ఆదాయం తగ్గిపోకుండా వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రూపకల్పన చేసిందని తెలిపారు.ఏ ఒక్క అర్హుడూ మినహాయింపు కాకుండా ప్రతి డ్రైవర్ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం చేరేలా ప్రభుత్వం ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థను, వాట్సాప్ ఆధారిత గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసిందని ఎంపీ వివరించారు.

ధాన్యం సేకరణ పై సమీక్ష సమావేశం : కలెక్టర్, జేసీ

విశాలాంధ్ర-బ్యూరోమచిలీపట్నం : నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కలిసి ధాన్యం సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ సారి ఖరీఫ్ కాలంలో చాలా జాగ్రత్తలు పాటించి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా ధాన్యం సేకరణ జరగాలని సూచించారు. ఇందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని గ్రామ వ్యవసాయ సహాయ కులు చాలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ పై రైతులందరికీ అవగాహన కలిగించాలని, గ్రామాల్లో వరికోత స్థితి గతులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ఉన్నతాధికారులకు స్పష్టమైన సమా చారాన్ని అందించాలన్నారు. రైతులు పంట చేతికి వచ్చిన వెంటనే రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకొని ట్రక్ షీట్ జనరేట్ చేసుకొన్న తర్వాత మిల్లర్ల దగ్గరకు వెళ్లాలని రైతు సేవా కేంద్రం కాదని నేరుగా మిల్లర్ల వద్దకు పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దళారులు అనవసరంగా జోక్యం చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమస్యలు సృష్టించే వారిపై క్రిమినల్ కేసులు అవసరమైతే బనాయించాలని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే తక్కువ ధరకు రైతులెవ్వరూ అమ్మకుండా వారికి ధైర్యం చెప్పాలని సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాంప్రసాద్, డీఎస్ఓ మోహన్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, డిసిఓ చంద్రశేఖర్, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్, తూనికలు, కొలతల శాఖ సహాయ నియంత్రణా ధికారి భానుప్రసాద్, జిల్లా రైస్ మిల్లుల సంఘం అధ్యక్షులు వీరయ్య, డిసిఎంఎస్ ప్రతినిధి శ్రీధర్, ఎఫ్‌పిఓ లు రత్నకిషోర్, సుజయ్ కుమార్ తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛదాన్ - మారథాన్ విశేష స్పందన

- 13 రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న రన్నర్స్
- జెండా ఊపి ప్రారంభించిన సినీ హీరో శర్వానంద్

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలో తొలిసారిగా నిర్వహించిన స్వచ్ఛదాన్ – మారథాన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు.అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి స్వచ్ఛ దివస్ స్వచ్ఛతాహి సేవలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదికగా ఏర్పాటు చేసిన "స్వచ్ఛదాన్ – మారథాన్" కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్, సినీ హీరో శర్వానంద్ ఈ రన్ ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పట్టాభి మాట్లాడుతూ ఈ మారథాన్ కార్యక్రమం 22కె,,10కె, 5కె మూడు విభాగాలలో జరిగిందని ఈ మారథాన్ లో 13 రాష్ట్రాలకి చెందిన రన్నర్స్ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని ఇది అభినందించదగిన విషయమని అన్నారు .మన ఇల్లు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చుట్టు పక్కల పరిసరాల్ని కూడా శుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో కేంద్రంలో స్వచ్ఛ భారత్ ప్రధాని నరేంద్ర మోడీ మన రాష్ట్రంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్రా ఉద్యమాన్ని సీఎం చంద్రబాబు ముందుండి నడిపిస్తున్నారని అన్నారు ఇక నుంచి ప్రతి సంవత్సరం ఈ మారథాన్ కార్యక్రమం జరుగుతుందని పట్టాభిరామ్ తెలిపారు. దేశం నలుమూలల నుండి తరలివచ్చిన వందలాది మంది క్రీడాకారులు, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నగర వీధుల్లో పరుగులు తీశారు. '21కె రన్ ఎలైట్ మెన్ విభాగంలో విన్నర్ గా నిలిచిన గుజరాత్ కి చెందిన ధర్మేంద్ర పుణ్యకి పతకంతో పాటు లక్ష రూపాయల చెక్కు, రన్నర్ గా నిలిచిన పంజాబ్‌కు చెందిన లవ్ ప్రీత్ సింగ్ పతకం తో పాటు రూ 50వేలు నగదు చెక్కు, సెకండ్ రన్నర్ అప్ గా నిలిచిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన దినేష్ పతకంతో పాటు రూ 25 వేలు నగదు చెక్కులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ ,ఎండి అనిల్ కుమార్ రెడ్డి లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యుడు అనిల్ సుంకర, కేశినేని వెంకట్, బోండా సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధించటం జరుగుతుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే మొబైల్ కోర్టులో హాజరు కావాల్సిందేనని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. సర్కిల్-1 కార్యాలయం ఆధ్వర్యంలో కలరా హాస్పిటల్‌లో శుక్రవారం 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు మొబైల్ కోర్టు నిర్వహించి శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 3 కేసులపై విచారించి నేరం రుజువు కావటంతో వారికి రూ.630 జరిమానా విధించారు. మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసు కోవటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రోడ్లపై చెత్త వేసిన, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువులను ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించినా వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. కార్యక్ర మంలో ఏఎంహెచ్-1 అన్నపూర్ణ, శానిటేషన్ సూపర్‌వైజర్లు సోమరాజు, శ్రీధర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఆనంద్ కృపాల్, కృష్ణ, శామ్యూల్ పాల్గొన్నారు.

కూచిపూడి రైతు బజార్‌కు రాష్ట్రస్థాయి స్వచ్ఛ భారత్ అవార్డు

విశాలాంధ్ర- కూచిపూడి : కృష్ణాజిల్లాలోని మొవ్వ మండలంకూచిపూడి లోని రైతు బజార్‌ను రాష్ట్రస్థాయి స్వచ్ఛభారతవార్డు వరించింది. ఇదే విషయాన్ని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రకటించారు. జిల్లాలో నాలుగు సంస్థలకు రాష్ట్రస్థాయి అవార్డు లభించగా అందులో కూచిపూడి గ్రామానికి ఒకటి లభిం చింది. అలాగే మొవ్వ మండలంలోని కాజ ప్రభుత్వ ఆయుష్ (ఆయుర్వేద) వైద్యాలయానికి జిల్లాస్థాయిలో స్వచ్ఛభారత్ అవార్డుకు ఎంపికైంది. వీటిపై రైతు బజార్ కే.చంద్రమోహనరావు, సిబ్బంది పడవల నరేష్, సత్యనారాయణ తో పాటు రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, అలాగే ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ ఎం.భాగ్యలక్ష్మి హర్షం ప్రకటించారు.

270కి పైగా పట్టణాల్లో అమెజాన్ ఫ్రెష్

విశాలాంధ్ర -విజయవాడ (వన్‌టౌన్): ప్రస్తుతం జరుగుతున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సందర్భంగా దేశవ్యాప్తంగా 270కి పైగా పట్టణాలకు అమెజాన్ ఫ్రెషన్ ను విస్తరింపజేస్తున్నట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. తాజా పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, గృహావసర వస్తు సామాగ్రులు, స్థానికంగా ప్రజలు మెచ్చిన వస్తువులతో సహా దైనందిన అవసరాలకు కావల సిన వస్తువులను భారతదేశవ్యాప్తంగా లక్షలాది కస్టమర్లకు అందుబాటులోకి తీసుకురావటానికి అమెజాన్ కట్టుబడి ఉన్నదనటానికి ఈ మైలురాయి నిలువు టద్దం. కొత్తగా చేరిన పట్టణాల్లో, ఉత్తరాదిన గోరఖ్ పుర్, డెహ్రాడూన్, జాలం ధర్, జిర్కాపూర్.. దక్షిణాదిన కోయంబత్తూర్, నెల్లూరు, హస్సన్, కొడగు, వరం గల్, విజయనగరం, వెల్లోర్, తిరుపతి, కొట్టాయం, కోళ్ళం, హుబ్లి, తూర్పున జమ్ముడ్పూర్, ఆసన్సోల్, ఇంకా దుర్గాపూర్, ఇంకా మరెన్నో ఉన్నాయి. అమె జాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో కస్టమర్లు, కేవలం రూ.1తో ప్రారంభమయ్యే డీల్స్, పండుగ ఆఫర్లను పొంది, తమపండుగ గ్రోసరీ షాపి ంగ్‌పై గరిష్ఠంగా రూ.400ల క్యాష్‌బ్యాక్‌తో అదనపుసొమ్మును ఆదా చేసుకోవచ్చు.

పండుగ సీజన్ కోసం 4 గంటల ఇన్‌స్టాలేషన్, డెమో సర్వీస్‌ను ప్రారంభించిన సామ్‌సంగ్

విశాలాంధ్ర -విజయవాడ (వన్‌టౌన్): భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ వినియోగదారులకు సజావుగా, ఆందోళన లేని పండుగ షాపింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిన తన నాలుగు గంటల సూపర్ ఫాస్ట్ ఇన్‌స్టలేషన్, డెమో సర్వీస్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం కింద వినియోగదారులు అభ్యర్థనను నమోదు చేసిన నాలుగు గంటల్లోపు తమ సరికొత్త సామ్‌సంగ్ ఉత్పత్తులను ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. 'పండుగలు అంటే సెటప్‌ల కోసం వేచి ఉండటం కాదు. కలిసి కట్టుగా వేడుక చేసుకోవడం. మా నలుగు గంటల సూపర్ ఫాస్ట్ ఇన్‌స్టలేషన్, డెమో సర్వీస్‌తో, మేం మా కస్టమర్ల సమయం, సౌలభ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇది మా సర్వీస్ బృందాల నైపుణ్యంతో ప్రతి కొత్త కొనుగోలు అదే రోజు సిద్ధంగా ఉండేలా చేస్తుంది' అని సామ్‌సంగ్ ఇండియా కస్టమర్ శాటిస్ఫాక్షన్ వీపీ సునీల్ కుటిన్హా అన్నారు.

అతిపెద్ద ఆఫర్లతో సామ్‌సంగ్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ ఏఐ మ్యాజిక్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు స్వాగతం పలుకుతోంది. ఈ అతిపెద్ద షాపింగ్ ఈవెంట్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ సందర్భంగా ఆకర్షణీయమైన ధరలకు కృత్రిమ మేధస్సు (ఏఐ) శక్తిని అనుభవి ంచాల్సిందిగా ఆహ్వానిస్తోంది. సామ్‌సంగ్ విస్తృత ఏఐ ఆధారిత టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, స్మార్ట్‌ఫోన్‌లు, మానిటర్లు, సౌండ్ పరికరాలు, మరెన్నింటిలో ప్రత్యేక మైన పండుగ ఆఫర్‌లతో, ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ అనేది వినియోగదారులకు రోజువారీ జీవితాన్ని మార్చే సామ్‌సంగ్ యొక్క తెలివైన పర్యావరణ వ్యవస్థకు అప్‌గ్రేడ్ అవ్వడానికి పరిపూర్ణ అవకాశం. ముఖ్యంగా జీఎస్టీ తగ్గింపు తరువాత తగ్గిన కొత్త ధరలు ఇప్పుడు ఏసీలు, టీవీలు, మానిటర్లలో కూడా లభ్యమవుతున్నాయి.

బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్లపై గో సేవ్ టుడే ప్రచారాన్ని ప్రకటించిన సామ్‌సంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్సంగ్, ఈ పండుగ సీజన్‌లోవినియోగదారులకు రూ. 21000 వరకు ఆదాను అందించే బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్లపై "గో సేవ్ డే" ప్రచారాన్ని ప్రకటించింది. జీఎస్టీ రేటు తగ్గింపులు, మెరుగైన వారంటీ ప్రయోజనాలు, ఇంధన ఆదా అనే మూడు స్తంభాలపై నిర్మించబడిన గో సేవ్ టుడే ప్రచారం, ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు సాటిలేని విలువను అందిస్తుంది. "గో సేవ్ టుడే" ప్రచారంలో భాగంగా, కస్టమర్‌లు ప్రీమియం బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్ల కొనుగోలుపై ప్రత్యేకమైన 5-5-50 ఆఫర్‌ను పొందుతారు. సెప్టెంబర్ 22, నవంబర్ 10 మధ్య 50 రోజుల వ్యవధిలో కొనుగోలు చేస్తే, ఇప్పటికే ఉన్న 5 సంవత్సరాల సమగ్ర వారంటీకి అదనంగా 5 నెలల అదనపు సమగ్ర వారంటీ లభిస్తుంది. బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్ కస్టమర్‌లు రూ.3800 వరకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం, రూ.1500 విలువైన ఉచిత ఇన్‌స్టాలేషన్, రూ.4000 వరకు బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌ను కూడా పొందుతారు.

శ్రీకాకుళం అయోధ్య రామాలయంలో ఘనంగా దసరా ఉత్సవాలు

- 600 మందికి అన్న సమారాధన

విశాలాంధ్ర - ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామం సోమిశెట్టి బజారులోని అయోధ్య రామాలయంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించగా చల్లపల్లి ఎస్ఐ సుబ్రహ్మణ్యం, ఘంటసాల ఆర్ఐ కె.శ్రీనివాస్ లు ప్రారంభించారు.సుమారు 600 మంది భక్తులు అన్న సమారాధనలో పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం చల్లపల్లి ఎస్ఐ సుబ్రహ్మణ్యం, ఘంటసాల ఆర్ఐ కె.శ్రీనివాస్, శ్రీకాకుళం వీఆర్ఓ గోపి లను కమిటీ సభ్యులు సత్కరించారు. కటారి తాతయ్య, సుగ్గున రాంబాబు, సోమిశెట్టి గణేష్ (పండు), సోమిశెట్టి రవి, అడపా విజయ్, సోమిశెట్టి వెంకట నారాయణ, సోమిశెట్టి శివనాగేశ్వరరావు, సోమిశెట్టి మునలయ్య, సోమిశెట్టి సత్యం, బడే జైకృష్ణ, రావూరి సాయి బసవ, సోమిశెట్టి రమేష్, మేక పాములు, సోమిశెట్టి మంగా కుమార్, భక్తులు పాల్గొన్నారు.

శ్రీ సంతోషిమాత దేవి సన్నిధిలో లక్ష కుంకుమార్చన

విశాలాంధ్ర- కూచిపూడి: కూచిపూడి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గత నెల 22వ తారీకు నుంచి సాంప్రదాయ పద్ధతిలో శాస్త్ర యుక్తంగా నిర్వహిస్తున్న శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలలో భాగంగా 12వ రోజైన శుక్రవారం అమ్మవారు శ్రీ సంతోషి మాత దేవిగా భక్తులకు దర్శనమిచ్చి ఆశీస్సులుఅందించారు. ఈ సందర్భంగా ఆమెసన్నిధిలోగౌరీ పంచాక్షరి ఉపదేశం పొందిన సువాసినిలు (మహిళలు) లక్ష కుంకుమార్చన నిర్వహించారు. వీరితోజోశ్యులకార్తికేయ శర్మ (గుడివాడ)లక్షనామ కుంకుమార్చనలను చేయించగా కుంకుమను జోశ్యులకమల కుమారి జ్ఞాపకార్థం ఆమె భర్త నాగ జగన్మోహన రావు(కూచిపూడి) తో పాటు కుటుంబ సభ్యులు సమర్పించారు. అమ్మవారికి అయ్యవారికి నూతన వస్త్రాలనుకురవివెంకట సుబ్రహ్మణ్య ప్రసాద్-సునంద (నూజివీడు), కురవిగోపికృష్ణ-వెంకటనాగ మహిజ (హైదరాబాద్) దంపతులు సమర్పించారు. ఆలయ పాలక మండలి సభ్యుల పర్యవేక్షణలో దేవాలయ అర్చక స్వాముల సహకారంతో నవరాత్రి మహోత్సవ వేడుకలు నిర్వహించారు.

విజయవాడ ఉత్సవ్ లో విహంగ్ అడ్వెంచర్స్

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెలిరైడ్ కార్యక్రమాన్ని మూడు రోజులు పాటు పొడిగిస్తున్నట్లు విహంగ్ అడ్వెంచర్స్ కెప్టెన్ సూర్య వెల్లడించారు. నగర ప్రజల హెలిజాయ్ రైడ్‌నుఆదరించారని చెప్పారు. మూడు రోజులు పాటు కార్యక్రమాన్ని నిర్వహిం చుకొనేందుకు కలెక్టర్ నుండి అనుమ తులు వచ్చాయని చెప్పారు.విహంగ్ అడ్వెంచర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెలిజాయ్ రైడ్స్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ స్టేడియంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సూర్య ఏవియేషన్ నిర్వాహకులు కెప్టెన్ సూర్య మాట్లాడుతూ దసరాఉత్సవాల సంద ర్భంగా నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా ఇందిరా గాంధీ స్టేడియ ంలో నిర్వహిస్తున్న హెలి జాయ్ రైడ్స్‌ను, నగర ప్రజలు ఎంతగానో ఆదరిం చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెలి టూరిజంని మన రాష్ట్రంలో ప్రమోట్ చేయాలన్న ధృఢసంకల్పంతో ఉన్నారన్నారు. అందులో భాగంగా విజయవాడ దసరా ఉత్సవాలలో హెలి జాయ్ రైడ్స్ ప్రారంభిం చామన్నారు. ప్రజలు ఎంతగానో ఈ కార్యక్రమాన్ని ఆదరించారని, అందుకే మూడు రోజులు పాటు ఈ కార్యక్రమాన్ని పొడిగిస్తున్నట్లు చెప్పారు.

ముగిసిన దుర్గాదేవి నవరాత్రులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో దసరా నవరాత్రులను పురస్కరించుకొని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ వారిచే సుమారు 2000 మంది భక్తులకు అన్న సమారాధన శుక్రవారం జరిపించారు.

చిన్నారికి ఉచిత వైద్యం

విశాలాంధ్ర - విజయ వాడ లబ్బీపేట: వరల్డ్ సెరిబ్రల్ పాల్సిడే సంద ర్భంగా శుక్రవారం మిత్ర హాస్పిటల్ నందు జరిగిన విలేకరుల సమావేశం లో ప్రముఖ చిన్నపిల్లల ఆర్తోపెడిక్ సర్జన్ డాక్టర్ కె దుర్గా నాగరాజు మాట్లాడుతు గత 15 సంవత్సరాలుగా సెరిబ్రల్ పాల్సి తో బాధపడే చిన్నారులకు ఉచిత వైద్యం అందించినట్లు తెలిపారు . ఈ నెల అక్టోబర్ 6వ తేదీన సెరిబ్రల్ పాల్సి ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు నందు సెరిబ్రల్ పాల్సి నడవలేనివారికి, నడకలో వత్యాసం ఉన్న చిన్నారులకు, కాలు, చేయి వంకర కలిగిన చిన్నపిల్లలకు, పుట్టుకతో అంగవైకల్యం ఉన్న చిన్నారు లకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అంగవైకల్యం కలిగినవారిని ప్రేమగా చూడాలని, అవమాన పరచకూడదని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రిజిస్ట్రేషన్ పొందిన పేషెంట్స్ లకు ఉచిత వైద్యం లభిస్తుందని తెలిపారు. ప్రముఖ యురాలజిస్ట్ డాక్టర్ సతీష్ మద్రివాడ మాట్లాడుతు సెరిబ్రల్ పాల్సితో బాధపడేవారికి ఖచ్చితంగా యూరాలజి సమస్యలు సంభవిస్తాయని, ఇటు వంటి వారికి అందుబాటులో మిత్ర హాస్పిటల్ నందు ఆధునిక వైద్యం అందు బాటులో ఉంటుందని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ సౌకర్యం కలదని, అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీల కాష్ లెస్ సదుపాయం అందిస్తున్నట్లు తెలి పారు. రిజిస్ట్రేషన్స్ కొరకు 90889 39495, 9110366244 నంబర్ల నందు సంప్రదించగలరు అని పేర్కొన్నారు. అనంతరం వివరాలు తెలిపే కరపత్రాన్ని విడుదల చేసారు. ఈ విలేకరుల కార్యక్రమములో ఫీజియోథెరఫిస్ట్ డాక్టర్ వర్షిణి మరియు తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక మునేటిలోపడి గల్లంతు

విశాలాంధ్ర-కంచికచర్ల : మండలం లోని వేముల పల్లి గ్రామంలో మునేటి లో పడి బాలిక గల్లంతు అయిన ఘటన శు క్రవారం జరిగింది. పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదూరు గ్రామానికి చెందిన ఉప్పెల్లి కీర్తన(10) అనే బాలిక దసరా సెలవల కు వేములపల్లి గ్రామంలో ఉన్న బంధువుల ఇంటికి వచ్చినది. బంధువులు బట్టలు ఉతకటా నికి వెళుతుండగా వారితో పాటు ఏటివద్దకు వెళ్లి ప్రమాదవ శాత్తు మునేటిలో పడి గల్లంతు అయినది.సమాచారం తెలుసుకున్న పోలీసులు మునేటి వద్దకు చేరుకొని జాలర్ల సహాయంతో వెతుకులాట ప్రారంభించారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ పొగాకు నియంత్రణ విధానాన్ని పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కన్స్యూమర్ ఛాయిస్ సెంటర్ ఈ నెల ఫిలిప్పీన్స్‌లో 'హాని తగ్గింపు, ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ టొబాకో కంట్రోల్ నుంచి తప్పిపోయిన అవకాశాలు' అనే అంశంపై ఏడు దేశాలకు చెందిన వైద్యులు, పరిశోధకులు, వినియోగదారుల న్యాయవా దులను ఒకచోట చేర్చి విలేకరుల సమావేశాన్ని నిర్వహించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ టొబాకో కంట్రోల్ కీలకమైన అంశాలను చర్చించేందుకు, పొగాకు సంబంధిత హానిని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ విధానాలను చర్చించేందుకు దీన్ని నిర్వహించారు. "ప్రపంచ పొగాకు నియంత్రణలో ఏది పని చేస్తుంది.. ఏది పనిచేయదు.. అనే దాని గురించి మాకు నిజాయితీతో కూడిన చర్చ అవసరం" అని హెల్త్ ఎకనామిస్ట్, కన్స్యూమర్ ఛాయిస్ సెంటర్ అధ్యక్షుడు ఫ్రెడ్ రోడర్ పేర్కొన్నారు. "చాలా దేశాలు హాని తగ్గింపు విధానాలతో విభిన్న ఫలితాలను చూశాయి. అయినప్పటికీ ఈ వ్యూహాలు ఆగ్నేయాసియా విధాన చర్చలలో అంతగా అన్వేషించలేదు" అని ఆయన తెలిపారు.

దేశ రక్షణకు గాంధీ ఆలోచనలే శరణ్యం: డొక్కా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతదేశాన్ని రక్షించుకోవాలన్నా.. అభివృద్ధి చెందాలన్నా జాతిపతి మహాత్మగాంధీ ఆలోచనలే శరణ్యమని మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్థానిక మార్కెట్‌లోని హిమనీ సెంటర్ నందు ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డొక్కా మాణిక్యవర ప్రసాద్ మాట్లాడుతూ ఈ దేశానికి గాంధీ అవసరత గతం కంటే ఇప్పుడు మరింత పెరిగిందన్నారు. మత సామరస్యం, పేదలు అభివృద్ధి చెందాలన్నా..మహిళలకు స్వేచ్ఛ కావాలన్నా.. వారి జీవితాలు అభివృద్ధి చెందాలన్నా గాంధీ ఆలోచనలే శరణ్యమన్నారు. దళితులను వేరుగా చూడటాన్ని గాంధీ అసహ్యించుకున్నాడన్నారు. ప్రతి దళిత వాడలో రామాలయంతో పాటు వేద పాఠశాల, హాస్పిటల్ నిర్మిస్తే దేశానికి ఒక మంచి సంకేతం వెళుతుందని, ఇలా చేయడం వల్ల హిందూ మతానికి దళితులు దగ్గరవుతారనేది తమ భావనన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ గాంధీ ఏ ఆశయాలకైతే తమ ప్రాణ్యాలను త్యగించారో ఆ ఆశయాలు ఈరోజు వరకు కూడా నెరవేరలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మద్యం ద్వారా ప్రభుత్వాలు ఆదాయం పొందరాదని, ఆ విధంగా పొందిన ఆదాయం పాపమని గాంధీ భావించినట్లు ఆయన పేర్కొన్నారు. గాంధీ అవినీతికి వ్యతిరేకంగా పోరాడితే నేటి ఎమ్మెల్యేలు అవినీతిమయమై పోయారని విమర్శించారు. అభివృద్ధి వికేంద్రీకరణ, ప్రాంతీయ వికేంద్రీకరణను కోరుకుంటే నేడు దానికి భిన్నంగా కేంద్ర, రాష్ట్ర స్థాయిలో కేంద్రీకరణ పెరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.

కనుల విందు చేసిన దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర వ్యాప్తంగా దసరా ఉత్సవాలు కనుల విందుగా జరిగాయని గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర డైరెక్టర్ ఎం.పద్మజ అన్నారు. నగరంలోని శిల్పకళా వేదికలో జరిగిన దసరా ఉత్సవాల ముగింపు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలుగు సాంస్కృతిక విభాగం దసరా ఉత్సవాలలో భాగంగా చిన్నారులకు వివిధ రకాల పోటీలు నిర్వహించింది. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ఆమె బహుమతులు అందజేశారు. డైరెక్టర్ పద్మజ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించడానికి శిల్పకళా వేదిక ఎంతగానో దోహదపడుతుందన్నారు. పది రోజుల పాటు పోటీల్లో పాల్గొన్న చిన్నారులను ఆమె అభినందించారు.

నిత్య గాయత్రి హోమంతో సకల శుభాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇంటింటా నిత్యం గాయత్రి హోమం చేయడం ద్వారా ఆయా కుటుంబాలలో శాంతితో పాటు లోక కళ్యాణం పరిఢవిల్లుతుందని హఠయోగి పులివర్తి ముక్తేశ్వర వెంకట కేశవరావు విశ్వకర్మ పేర్కొన్నారు. స్థానిక పాత గుంటూరు శ్రీ కంచి కామాక్షి, ఏకాంబరేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో దేవీ నవరాత్రుల సందర్భంగా విశ్వ బ్రాహ్మణుల కులదేవతైన కంచి కామాక్షమ్మ ఆలయంలో 54 మంది దంపతులతో కుటుంబ నిత్య గాయత్రి హోమములు, కుంకుమ పూజ, మహిషాసుర మర్దిని అమ్మవారి సేవ పౌరోహితులు ఆలూరి సుబ్రహ్మణ్య శర్మ నేతృత్వంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. పులివర్తి నాగ సూర్య కుమారి రచించిన శ్రీమాత గాయత్రి పూజ విధానము, దండకం సహిత చాలీసా పారాయణ పుస్తకాలు, హోమ పాత్రలు అందజేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో పులివర్తి వాణి, పులివర్తి కృపార్థ సింధుసాయి, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కడియాల సుబ్బారావు, కందేపు వెంకట భాస్కరరావు, డాక్టర్ కె.కొండయ్య గురూజీ, అమర్తలూరు వీరబ్రహ్మేంద్రరావు, కన్వీనర్ యలవర్తి ధర్మారావు, పూసపాటి గిరిధర్, దేవస్థానం ఈఓ సౌమ్య దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి నిమజ్జనం

విశాలాంధ్ర-మంగళగిరి : పెద్ద వడ్లపూడి గ్రామంలో అమ్మవారి నిమజ్జనోత్సవం ఘనంగా జరిగింది. శివాలయం సెంటర్ ఉత్తరవీధిలో భవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డప్పుల వాయిద్యాలు, మేళాలు, ఊరేగింపులతో అమ్మవారి నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ గ్రామస్తులతో కలిసి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులు, మహిళలు, పిల్లలు పాల్గొనడంతో నిమజ్జనోత్సవం జాతరలా మారింది.

రైతులకు సక్రమంగా ఎరువులు అందించాలి: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: రైతులకు కావలసిన యూరియా, డిఏపి ఎరువులు సక్రమంగా సరఫరా చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఆయన దృష్టికి వచ్చిన ఎరువుల సమస్యలపై శుక్రవారం వ్యవసాయ కమిషనర్ ఢిల్లీ రావు, జగ్గారావులతో జీవీ ఫోన్‌లో మాట్లాడారు. రైతు పంట సాగు అవసరాన్ని బట్టి ఎరువులు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సొసైటీ వద్ద ఎరువులు తీసుకోవడానికి వచ్చిన రైతులకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలించిన, అధిక ధరలకు విక్రయించిన, ఒకరికి ఎక్కువ మొత్తంలో ఎరువులు ఇచ్చిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్నాడు జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని ఇక్కడ రైతులు కావాల్సిన ఎరువులు కొరత లేకుండా పంట సాగు చేసుకునే ప్రతి రైతుకు అవసరాన్ని బట్టి ఎరువులు అందించాలన్నారు. అనంతరం వినుకొండ నియోజకవర్గం లోని సొసైటీ సిఈఓ లతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియోజకవర్గంలోని సొసైటీలో రైతులకు ఎరువులు అందించాలని అందుకు భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని లగడపాడు, గారపాడు,పెదకూరపాడు, లింగంగుంట్ల, ముస్సాపురం, పాటిబండ్ల గ్రామాలలో జీఎస్టీపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తనపల్లి జివిస్టి అధికారి స్మిత పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ ఉప కరణాలు అయిన ట్రాక్టర్లు, ట్రాక్టర్ విడిబాగాలు, బయో పురుగు మందుల, పంటకోత యంత్రాలు, బిందు తుంపర సేద్యం పరికరాలు, డ్రోన్లు తదితరాలపై వస్తు, సేవల పన్ను తగ్గింపుపై అవగాహన కార్యక్రమం ఆయా రైతు సేవా కేంద్ర పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి డి.క్రిష్ణయ్య, పెదకూరపాడు సర్పంచ్ రాజు, రైతు సంఘ నాయకులు, ఆయా గ్రామ రైతు సేవాకేంద్ర సిబ్బంది, ఆయా గ్రామ రైతు సోదరులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

గోపు గ్రాండ్ నూతన కళ్యాణ మండపం ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి డిజిపి ఆఫీస్ సమీపాన గోపు గ్రాండ్ నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపు గ్రాండ్ నూతన కళ్యాణ మండపం అధినేత గోపు నాగ రాజేష్ మాట్లాడుతూ అత్యాధునిక హంగులతో వివాహ వేడుకలకు శుభకార్యాలకు గోపు గ్రాండ్ కళ్యాణ మండపం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జొన్న రాజేష్, వైసీపీ నాయకులు బుర్ర ముక్కు వేణు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రామకృష్ణ శెట్టి, రొటేరియన్స్ రామకృష్ణ శెట్టి, మున్నంగి వివేకానంద రెడ్డి, రావూరి రమేష్‌బాబు, చంద్ర ఓబుళరెడ్డి ఉండేల, జొన్న కిషోర్, జెట్టి శ్రావణి, కొండేపాటి నరేంద్ర, జక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సేవలో.. విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పొన్నూరు : ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొంటారని, ఆటో, టాక్స్, క్యాబ్ డ్రైవర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టడం దుర్మార్గం: జయసుధ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: భారత రాజ్యాంగ నిర్మాత అందరికీ సర్వహక్కులు, సమాన హక్కులు ఉండాలని కాంక్షించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని చిత్తూరు జిల్లా వెదుళ్ల కుప్పం మండలం దేవలంపేటలో నిప్పు పెట్టి తగల పెట్టడం అత్యంత దుర్మార్గమని వీసీకే పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధ అన్నారు. స్థానిక లాడ్జి సెంటర్ నందు గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం జయసుధ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పలు ప్రజా సంఘాలు అంబేద్కర్ విగ్రహాన్ని నిప్పు పెట్టటాన్ని తీవ్రంగా ఖండించారు. జయసుధ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహన్ని తగలబెట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పట్టిష్టమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాసంఘాల నాయకులు పాటిబండ్ల కోటేశ్వరావు, మల్లెల వెంకట్రావు, నల్లపు నీలాంబరం, సాధు మాల్యాద్రి, డెన్నిస్ రాయ్, ఓర్స్ ప్రేమ రాజు, వద్దిముక్కల సురేష్, తాటికొండ నరసింహారావు, ఎంఏఎస్ రహిమాన్, లాయర్ శ్రీనివాసరావు, మంచిర్యాల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ, శాస్త్రిల జయంతి

విశాలాంధ్ర-అమరావతి : మండల పరిషత్ కార్యాలయంలో శ్రీ మహాత్మా గాంధీ, శ్రీ లాల్ బహుదూర్ శాస్త్రి గార్ల జయంతిని పురస్కరించుకొని అమరావతి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరావతి మండల పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు పాల్గొని జాతిపిత, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది నాయకులు వారి జీవితాలను త్యాగం చేశారని, వారి కృషి దేశానికి ఆదర్శమనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు, అమరావతి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పార్వతి, అమరావతి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సత్యం, శాంతి, అహింసలే ఆయుధాలుగా చరిత్రపై చెరగని సంతకం చేసిన జాతిపిత గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఏసి మెంబర్, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం బొల్లా బ్రహ్మనాయుడు మీడియాతో మాట్లాడుతూ. ప్రేమగా కౌగిలింతలు... కడుపులో కత్తులు అంటూ ఎమ్మెల్యే జీవీ, జీడీసీసీ ఛైర్మన్ మక్కెనను బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. చేపల చెరువులను అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయలు సంపాదించుకొని చేపల చెరువులు ఎవరి ఒక్కరి సోత్తు కాదు... అవి ప్రజల ఆస్తి, వాటి పై హక్కు ప్రజలకు ఉంటుంది. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మరియు మాజీ ఎమ్మెల్యే, జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లి కార్జునరావుపై బొల్లా తీవ్ర విమర్శలు చేశారు. నియోజకవర్గంలోని చేపల చెరువులను అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయలు దోచుకుంటున్న మక్కెన, చేపల చెరువుల పేరుతో సొసైటీ బ్యాంకుల ద్వారా లోన్ తీసుకుంటున్నారు. గోడ మీద పిల్లిలా ఉంటూ ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ లో చేరి తన అక్రమ చేపల చెరువులను వ్యాపారాలగా విస్తరించుకుంటున్నాడు. గ్రామాల్లో ఊరి చెరువులు గ్రామ అభివృద్ధి కొరకు ఉపయోగించుకోవాలి కానీ గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకోకుండా తన మేనమామ పేరుతో అక్రమంగా దోచుకోవడం జరుగుతుంది అని బ్రహ్మనాయుడు విమర్శించారు. జీడీసీసీబి చైర్మన్ మక్కెనకు, వినుకొండ నియోజకవర్గంలో వందల ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయి. వినుకొండ మండలం గోకనకొండ, ఉమ్మడివరంలో గ్రానైట్ వ్యాపారులను అక్రమ వ్యాపారం చేస్తున్నారని వారిని భయపెట్టి, ఆ వ్యాపారాల నుంచి ముడుపులు అందుకున్నారు, అని ప్రశ్నించారు. జీడీసీసీ బ్యాక్ తరపున ఇచ్చే లోనులో రైతుల నుంచి కమిషన్లు తీసుకుంటున్న మాట వాస్తము కాదా.?, ఈ రాష్ట్ర లో టిడిపి ప్రభుత్వం వచ్చినప్పుడల్లా రైతులు పూర్తిగా నష్టపోవాల్సిందే. నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వంలో విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇచ్చాము. కూటమి ప్రభుత్వంలో పత్రిక స్వేచ్ఛను హరిస్తున్నారు. మహాత్మా గాంధీ బతికి ఉంటే కూటమి ప్రభుత్వం పరిపాలన చూసి బాధపడేవారు అని బ్రహ్మనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.